# ప్రతీ నిరుపేదకు సంక్షేమ పథకాలు



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 20, జనవరి 2025 16 పేజీలు

2 లో..



## కలెక్టర్ గారు...
# ఈ రహదారికి రండి...

అత్యంత దుర్భరంగా వెంకటాపురం చర్ల ప్రధాన రహదారి...

ఈ నరకపు రహదారులు ఇంకెన్నాళ్లు అంటున్న ప్రజలు...

అధికారుల నిర్లక్ష్యంతోనే రహదారి విధ్వంసమా...

రహదారి భద్రత మాసోత్సవాల పై ప్రజలు పెదవి విరుపు...

రహదారి ఇలా ఉంటే... ప్రజల భద్రత ఎట్లా... అని ప్రశ్నిస్తున్న ప్రజలు...

కలెక్టర్ చొరవ చూపితే తప్ప సమస్య పరిష్కారం కాదంటున్న ప్రయాణికులు...

### దుమ్ములేస్తుంది.. ఊపిరి ఆడటంలేదు సారూ..

ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), ప్రభాత వార్త: కలెక్టర్ సార్... ఈ రహదారికి ఒకసారి రండి అంటున్న ప్రజలు, ప్రయాణికుల మొర ములుగు జిల్లా కలెక్టర్ ఆలకించాలి. ఈ నరకం ఇంకెన్నాళ్లు అంటున్న ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించే దిశగా జిల్లా కలెక్టర్ అడుగులు వేయాలి. ఆర్ అండ్ బి శాఖ అధికారుల నిర్లక్ష్యంతోనే నాణ్యతలేని రహదారులు విధ్వంసానికి గురవుతున్నాయని ప్రజల ఆవేదనను పట్టించుకోవాలి. స్వాతంత్రం సిద్ధించి 77 సంవత్సరాలు గడుస్తున్నా ఏజెన్సీ ప్రాంతాలైన వెంకటాపురం భద్రాచలం ప్రధాన రహదారి నేటికీ గతుకుల గుంటలతోనే దర్శనమిస్తుంది. సరైన రవాణా సౌకర్యం లేక మన్యంలో ఇక్కట్లు పడుతున్న ప్రజల గోస ఇప్పట్లో తీరే దారి కనబడడం లేదు.

2 లో..



# మేడారానికి పోటెత్తిన భక్తులు

### సౌకర్యాలు సరిగ్గాలేక ఇబ్బందులు
### జాతరలో ఏదికొందామన్నా మండిపోతున్న ధరలు

తాడ్వాయిప్రభాతవార్త(19జనవరి) : మేడారం భక్తులతో పోటెత్తింది. మినిమేడారం జాతరకు ఇంకా 20 రోజులే ఉంది. ఆదివారం సెలవుదినం కావడంతో భక్తులు వేలుదాటి లక్షలకు చేరుతున్నారు. గద్దెలు, జంపన్నవాగు, ఆర్టీసి వైజంక్షన్, చింతల క్రాస్, ఏరియాలలో భక్తులు బాగా ఉన్నారు. పారిశుధ్య పనులు మాత్రమే ముమ్మరంగా చేపట్టారు. మిగతాశాఖల అధికారులు కానపడడం లేదు. ఎవరైనా పెద్ద అధికారులు వస్తెనె కనిపిస్తున్నారు. లేకపోతే మేడారం వైపుకూడా కన్నెత్తిచూడటం లేదని భక్తులు ఆంటున్నారు. జాతర ఇంక జాతర పదిరోజులె ఉంది అధికారులు మాత్రం పనులు చేయకుండా, దాటవేస్తున్నారు. పోలీసులు భద్రతా చర్యలను చేరపడుతున్నారు. భక్తులు రద్దీ బాగా పెరిగింది. పస్రానుంచి వెల్లే వాహనాల సంఖ్య పెరిగింది. మినిజాతరకు భక్తులు ఇబ్బందులు పడకుండా ఆర్టీసి అధికారులు, బస్సులను నడపాలి కానీ ఇప్పటికీ వేయలేదు. ఈసారి మినిజాతరకు భక్తులు నెల ముందు నుంచె మొక్కులు సమర్పించు కుంటున్నారు.

ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య మేయర్ గుండ సుధారాణి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయని రాజేందర్ రెడ్డి

2లో..



## హన్మకొండలో అట్ట హాసంగా
# లలిత జ్యువెలరీ మార్ట్ ప్రారంభం

హనుమకొండ బ్యూరో. ప్రభాత వార్త : జనవరి 19 ప్రముఖ నగల రుద్రవరం సంస్థ లలిత జ్యువెలరీ హన్మకొండ నగరంలో ఆదివారం అట్టహాసంగా ప్రారంభం అయింది .షో రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య మేయర్ గుండ సుధారాణి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయన రాజేందర్ రెడ్డి, లలిత జ్యువెలరీ చైర్మన్ కిరణ్ కుమార్ హాజరై ప్రారంభించారు.

2లో..



## టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికలో
# బీఆర్ఎస్ దారెటు?

సుందర్ రాజ్‌కు మద్దతు ఇవ్వాలా? వేరే అభ్యర్థిని ప్రకటించాలా?

టెన్షన్ లో బీఆర్ఎస్ అధిష్టానం

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త: మరో కొద్ది రోజుల్లో జరగనున్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి క్లిష్ట పరిస్థితి ఎదురు కానుంది. ముందు పోతే గొయ్యి వెనక్కి పోతే నుయ్యి అన్న చందంగా తయారైంది.. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉండి

# కలెక్టర్ గారు... ఈ రహదారికి రండి...







మొదటిపేజీ తరువాయి

గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం పల్లెల్లోనే ఉండాలని గొప్ప గొ ప్పప్రసంగాలు దంచిన నేతల మాటలు నీటిమీద రాతలుగానే మిగిలిపోతున్నాయి. ఈ నరకం ఇంకా ఎన్నాళ్ళు అని ప్రజలు ప్రశ్నిస్తున్నా... అధికారులు నిర్లక్ష్యపు ధోరణి వీడడం లేదు. ఏజెన్సీ ప్రాంతంలో మాత్రం రహదారుల నాణ్యతకు ఆర్ అండ్ బి శాఖ పట్టం కట్టడం లేదు.అధికారులు గుత్తేదారుకు కొమ్ము కాస్తూ రవాణా సౌకర్యం పై శ్రద్ధ చూపకపోవడంతో మారుమూల ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా మారాయి. మండల కేంద్రం నుండి చర్లకి వెళ్లే ప్రధాన రహదారి యాకన్నగూడెం అటవీ ప్రాంతం వరకు ప్రయాణం అత్యంత దుర్భరంగా మారింది.సుమారు 25 కిలోమీటర్ల మేర రహదారి పై తారు,కంకర లేచిపోయి మట్టి రోడ్డు కన్నా ప్రమాదకరంగా ఉంది. అసలు ఇక్కడ రోడ్డు వేశారా లేదా అనే విధంగా ఇక్కడ పరిస్థితి ఉంది. ఈ రోడ్లపై నిత్యం ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలలో ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రయాణం కొనసాగిస్తున్నారు. గుంతల మయంగా ఉన్న ఈ రహదారులలో ప్రయాణికులు ఇబ్బందులు పడుతూనే గమ్యస్థానాలను చేరుకుంటున్నారు. గర్భిణీ స్త్రీలు,బాలింతలు ఈ మార్గంలో అనేక అవస్థలు పడుతున్నారు.

### ఆర్ అండ్ బి శాఖ అధికారుల పట్టింపు కరువు...

మండలంలో రవాణా సౌకర్యం మెరుగుపడేందుకు రహదారుల నిర్మాణం దిశగా కృషి చేయాల్సిన అధికారులు నిర్లక్ష్య వైఖరి కారణంగానే మండలంలోని రహదారులు అధ్వానంగా ఉన్నాయని ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. గుత్తేదారులతో కుమ్మక్కై నాసిరకంగా రోడ్లు నిర్మిస్తున్నా మోనంగా ఉంటున్నారని ప్రజలు అంటున్నారు. ప్రమాదకరంగా ఉన్న రోడ్లపై తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణాలు చేస్తూ.. గమ్యస్థానాలను చేరుకుంటున్నారు. రాళ్ళవాగు, యాకన్నగూడెం పరిసరాలలో ఉన్న బ్రిడ్జిలు కుంగి పోవడంతో ప్రయాణికులు మరింత తీవ్ర ఇబ్బందులు పడుతూ గుంటల రోడ్లపై ప్రయాణం సాగిస్తూన్నారు. రహదారి భద్రత మాసోత్స వాల పై ప్రజలు పెదవి విరుస్తున్నారు.రహదారి ఇలా ఉంటే... ప్రజల భద్రత ఎట్లా... అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కలెక్టర్ చొరవ చూపితే తప్ప సమస్య పరిష్కారం కాదంటున్న ప్రజల విన్నపానికి జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తారో చూడాలి మరి...

# టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికలో బిఆర్ఎస్ దారెటు?

మొదటిపేజీ తరువాయి

సర్పంచ్ నుండి మొదలు ఎమ్మెల్యేల వరకు ఎన్నిక వచ్చిన సులభంగా గెలిచే స్థాయి నుండి ఎలా గెలవాలి అనే స్థాయికి పడిపోయింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోగానే సీన్ రివర్స్ అయింది.. గత ఎంపీ ఎన్నికల్లో ఒక్క ఎంపీ స్థానం గెలవకపోవడం బి ఆర్ ఎస్ కేడర్ ను నిరుత్సాహానికి గురి చేసింది... అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తయిన సందర్భంలో ఆ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని ఆరు గ్యారెంటీలతోపాటు మరో 420 హామీలు ఇచ్చి అవి అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఫెయిల్ అయిందని దీంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని తిరిగి ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కి పూర్వ వైభవం తీసుకొస్తారని పార్టీ భావిస్తుంది... మరో కొద్ది రోజుల్లో పంచాయతీరాజ్ ఎన్నికలు రాబోతున్నందున అందులో మెజారిటీ స్థానాలు రావాలంటే ముందుగా మూడు జిల్లాలు కలిపి జరగబోయే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని టిఆర్ఎస్ పార్టీ ఉవ్విళ్లూరుతోంది... అయితే తానొకటి కలిస్తే దైవం ఒకటి తలుస్తుంది అన్నట్లు వరంగల్ జిల్లాలో ఇన్ని రోజులు బిఆర్ఎస్ పార్టీకి ప్రధానంగా మాజీ చీఫ్ విప్, ప్రస్తుత హనుమకొండ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్భాస్కర్‌కు వెన్నుదన్నుగా ఉన్న బిసి నాయకుడు,మాజీ కూడా చైర్మన్, ప్రముఖ మాస్టర్ జి విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ ను తమ పార్టీ తరఫున టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటిస్తామని భావించారు.. ఇండిపెండెంట్ గా బరిలో ఉంటానని సుందర్ రాజ్ ప్రకటన... బిఆర్ఎస్ పార్టీ తరఫున టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో ఉంటారని భావించిన సుందర్ రాజ్ యాదవ్ అనూహ్యంగా బిఆర్ఎస్ పార్టీకి రాజకీయ విశ్లేషకులకు ట్విస్ట్ ఇచ్చాడు... ఈనెల 11వ తేదీన హనుమకొండ ఏకశిలా పార్కు నుండి అంబేద్కర్ విగ్రహం మీదుగా అశోక కన్వెన్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ తీసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నేను ఏ పార్టీ తరఫున పోటీ చేయనని నాకు ఏ పార్టీ మద్దతు ఇచ్చిన తీసుకుంటానని సబ్బండ వర్గాల అభ్యర్థిగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. టెన్షన్ లో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం... జిల్లాలో బలమైన బీసీ నాయకుడు, మాస్టర్ జి విద్యాసంస్థల నెలకొల్పి అన్ని విద్యాసంస్థలతో సత్సంబంధాలను కలిగి ఉన్న సుందర్ రాజ్ యాదవ్ ను తమ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిపి ఈజీగా గెలుస్తామనుకున్న బి ఆర్ఎస్ పార్టీకి సుందర్ రాజ్ తీసుకున్న నిర్ణయంతో స్పీడ్ బ్రేకర్ పడినట్లు అయింది... అధికారికంగా ఆయనకే మద్దతిచ్చి పోటీకి దూరంగా ఉంటే అటు అధికార పార్టీకి ఇటు ప్రజలకు చులకన అయిపోతామని లేదా స్వయంగా తామే అభ్యర్థిని ప్రకటించి ఎన్నికలకు వెళితే కచ్చితంగా సుందర్ రాజుకు పడే ఓట్లు తమ పార్టీ అభ్యర్థికి గండిపడి ఖచ్చితంగా ఓడిపోతానే భయం పట్టుకోవడంతో ఇప్పుడు ఏం చేయాలో అని డిఆర్ఎస్ పార్టీ టెన్షన్తో తలలు పట్టుకున్నట్లు సమాచారం....

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*జనగామ టౌన్, జనవరి 19 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా కేంద్రంలోని గణేష్‌వాడలో ఉన్న యుపిఎస్ 1998-99 సంవత్సరం ఏడవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యారు ్థల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు దాదాపు (26)సంవత్స రాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మర్రి జనార్దన్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, ప్రభాకర్, చంద్రకళ, అన్నపూర్ణ జయలత, అరుణ పాల్గొన్నారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు గురువులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక

*రఘునాథపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :*

ఈనెల 21 తేదీన పాలకుర్తి మండలం చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీనియర్ కబడ్డీ ఎంపికలు నిర్వహించబడునని జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రోళ్ల కుమార్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ పురుషుల జట్టుకు ఏంపికైన క్రీడాకారులు ఫిబ్రవరి 1 నుండి 4వ తేదీవరకు ఆదిలాబాద్‌లో జరిగే 71వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో జనగామ జిల్లా తరుపున పాల్గొంటారని తెలిపారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు వయస్సుతో నిమిత్తం లేకుండా 85కేజీల లోపు ఉండాలని తెలిపారు. సెలెక్షన్స్ మ్యాట్ పై ఉంటాయ్ కాబట్టి క్రీడాకారులు మ్యాట్ షూస్ తప్పని సరిగా తెచ్చుకోవాలని నిర్వాహకులు సూచించారు. మరిన్ని వివరాలకు 9849363396 / 9440412915 / 7661095550 నంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తోటకూరి గట్టయ్య, కోశాధికారి ఎదునూరి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేడారానికి పోటెత్తిన భక్తులు

మొదటిపేజీ తరువాయి

జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసిఅక్కడినుంచి కాలినడకన గద్దెలకు చేరుకుంటున్నారు.ఎండోమెంట్ అధికారులు గద్దెలప్రాంగణంలో ఉంటున్నారు. ఎండోమెంట్ ద్వారచేపట్టిన పనులు దగ్గర పడుతున్నాయి. జంపన్నవాగు నుంచి భక్తులు వాహనాలలో గద్దెలకువస్తున్నారు. ఇప్పటికైన బస్సులను నడిపిస్తె భక్తులకు సౌకర్యంగా ఉంటుంది. పోయిన ఆదివారం కంటె ఈ ఆదివారం భక్తులరద్దీ బాగా పెరిగింది. మహారాష్ట్ర, మద్యప్రదేశ్, ఓరిస్సా, చత్తీష్ గడ్ రాష్టాలనుంచి మాజి మంత్రి ఈరోజు మేడారాన్ని సందర్సించారు. పొరుగురాష్టాల నుంచివచ్చిన ప్రముఖులకు విడిదిగృహాలు ఉన్నట్లయితె రెండురోజుల పాటు విశ్రాంతిగ ఉండ వచ్చును అన్నారు. ప్రభుత్వం దూరదృష్టితొ పొరుగురాష్టాల ప్రజాప్రతి నిదులకు విడిదికోసం భవనాలు నిర్మించుటకు మంత్రిసీతక్క కృషిచేయాలని మండలనాయకులు, జిల్లా నాయకులు కోరుతున్నారు. పొరుగురాష్టాలకు చెందినభక్తులే బాగావస్తున్నారు. రోడ్లుబాగా ఉండటంతొ సగంకంటె ఎక్కువగ ఉన్నారు.

# హన్మకొండలో అట్ట హాసంగా లలిత జ్యువెలరీ మార్ట్ ప్రారంభం




మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మేయర్ గుండ సుధారాణి ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడారు. ప్రముఖ నగల షోరూం హనుమకొండ నగరంలో ప్రారంభం రావడం సంతోషదాయకం శుభసూచకం అన్నారు ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించాయని అన్నారు. మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో నగల ధరలు ఉండడం మంచి పరిణామం అన్నారు. సందర్భంగా షోరూంలోని నగలను వద్రాభరణాలను పరిశీలించి చైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. లలిత జ్యువెలరీ చైర్మన్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ 40 సంవత్సరాల పైగా సేవలందిస్తూ దక్షిణ భారతదేశంలో అగ్రగామియా గుర్తింపు తెచ్చుకున్న లలిత జ్యువెలరీ ఇప్పుడు హనుమకొండలో ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో విశేష ఆదరణను పొంది పంది ఇప్పుడు హనుమకొండ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు సర్వం సిద్ధమైందన్నారు. అన్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు తక్కువ ధరలో నగలు ఇవ్వాలని ఉద్దేశంతో వినియోగదారుల ఆశీస్సులతో ఈ షోరూం ప్రారంభించినట్లు తెలిపారు. అన్ని నగల దుకాణాలలో ధరలు చెక్ చేసుకుని మా షోరూంలో ధరలను సరిచూసుకోండి డబ్బులు ఊరికే రావని ఎక్కడ తక్కువ ఉంటే అక్కడ కొనుగోలు చేయాలని వినియోగదారులకు సూచించారు. మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని మా షో రూమ్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు ఈ ప్రారంభోత్సవం సందర్భంగా బంగారు నగరపై తరుగులో రెండు శాతం తగ్గింపు అదేవిధంగా క్యారెట్ కు 6000 తగ్గింపు ఉన్నట్లు తెలిపారు లలిత జ్యువెలరీ షోరూంలో మార్కెట్ కంటే తక్కువ తరుగులో బంగారు నగలను అందజేస్తామన్నారు ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని డబ్బును ఆదా చేయాలని చైర్మన్ కిరణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, శ్రీమాన్, జ్యువెలరు ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూటకపు ఎన్‌కౌంటర్‌లను ఆపాలి

*బయ్యారం,జనవరి19,ప్రభాతవార్త:*

కేంద్రప్రభుత్వం తక్షణమే భూటకపు ఎన్‌కౌంటర్‌లను ఆపాలని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమెక్రసి రాష్ట్ర కార్యదర్శి అశోక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ చత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బిజాపూర్ జిల్లా పూజారి కంకేర్ మారేడుబాక అడవుల్లో జరిగిన భూటకపు ఎన్‌కౌంటర్‌లో అనేకమంది మరణించారన్నారు. తక్షణమే సుప్రింకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తూ వారు దోపిడి శక్తులతో కుమ్మక్కు అయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వం హిందుత్వం పేరుతో దేశ ప్రజలను రెచ్చగొడుతుందన్నారు. బ్రిటిష్ వారు అనుసరించిన ఎత్తుగడలనే హిందు ఫాసిస్టు పాలకులు సైతం అనుసరిస్తూ దేశాన్ని పూర్తిగా దివాలా తీయిస్తున్నారని దేశంలోని పౌరులు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు ఈ సత్యాన్ని గుర్తించాలన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని దేశ సంపదను కాపాడేందుకు పోరాడుతున్న ఆదివాసిలకు, ఉద్యమ కారులకు, విప్లవకారులకు సంఘీభావం ప్రకటించి కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు విధానాలను ప్రతిఘటించాలని అన్నారు.

## ఇంగ్లీష్ ఒలంపియాడ్ ప్రతిభా పరీక్షను విజయవంతం చేయాలి

*మహబూబాబాద్,జనవరి19,ప్రభాతవార్త:*



ఎల్టా తెలంగాణ ఎస్‌సిఈఆర్‌టి తెలంగాణ భారతి ఫౌండేషన్ సహకారంతో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏకశిలా ఏంజెల్స్ హైస్కూల్‌లో ఈ నెల 21న జరిగే ఒలంపియాడ్ ఎలక్యూషన్ పోటీ పరీక్షలను విజయవంతం చేయాలని విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఎయిడెడ్, జిల్లాపరిషత్ మోడల్ స్కూల్, కేజీబివి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ మండలస్థాయిలో గెలుపొందిన విద్యార్థులను జిల్లాస్థాయిలో జరిగే ఆంగ్ల ప్రతిభ పరీక్షకు హాజరుపరిచి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 8,9 తరగతులు చదివే విద్యార్థులు ఈ పోటీ పరీక్షలకు అర్హులన్నారు. ఈ పరీక్షలతో విద్యార్థుల్లో ఆంగ్లభాషపై నైపుణ్యాన్ని అంచనా వేయడమే కాకుండ భాష సాహిత్యం, సమర్థవంతమైన కమ్యూనికేషన్‌పై అవగాహన కలుగుతుందన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు విడుదల చేయాలి

*మహబూబాబాద్,జనవరి19,ప్రభాతవార్త:*



బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులను వెంటనే విడుదల చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గిరిజన జాతికి చెందిన విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ప్రైవేటు పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారన్నారు. వారికి సంబందించిన రియంబర్స్‌మెంట్ మూడు సంవత్సరాల నుండి విడుదల చేయడం లేదని దీంతో ప్రైవేట్ యాజమాన్యం ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఫీజులు కట్టలేక నిరుపేద విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారన్నారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం కింద రావాల్సిన నిధులను విడుదల చేసి ఆదుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రసాద్‌నాయక్, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ హాస్టల్‌లో బయోమెట్రిక్ విధానం

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 19 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ హాస్టల్లో బయో మెట్రిక్ హాజరు విధానం" విద్యార్థుల సమయాన్ని, అంతర్గత నిర్వహణలో ఉన్న లోపాలను తగ్గించటానికి, విశ్వవిద్యాలయ వసతి గృహల మెస్‌లలో బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని వసతిగృహాల సంచాలకులు డాక్టర్ ఎల్.పి.రాజ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రేక్‌ఫాస్ట్, లంచ్ రాత్రి డిన్నర్ సమయాల్లో విధిగా ప్రతి విద్యార్థి తమ మెస్‌కార్డులను స్కాన్ చేయాలని, వృధా అరికట్టడానికి, నాన్ బోర్డర్‌ల సమస్య నుంచి కుడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది డాక్టర్ ఎల్.పి.రాజ్‌కుమార్ తెలిపారు. వీటి పనితీరును రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, సహాయ రిజిస్ట్రార్ ప్రణయ కుమార్ పరిశీలించారు.

## మీరా సంగీత మండలి వార్షికోత్సవంలో హిమతేజ ప్రదర్శన

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 19 ప్రభాతవార్త :*



తెలంగాణభాష సాంస్కృతికశాఖ వారి సౌజన్యంతో హనుమకొండలో మీరా సంగీతమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో కళాకారులచే గాత్ర కచేరి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ కూచిపూడి కళాకారుని కునూరు హిమతేజ ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ హాజరైనారు. ఉత్తమ కళాకారుడిగా ఉత్తమ ఫ్లూటీస్టిగా ఎంపికైన ఈగ సాంబయ్యకు కునూరు సుగుణ స్మారకపురస్కారం తోపాటు పదివేల రూపాయలను నిర్వాహకులు కునూరు శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మీరా సంగీతమండలి అధ్యక్షులు గుమ్మడి జనార్ధన్, సభ్యులు కునూరు శ్రీనివాస్ పోతనచారి తదితరులు హాజరయ్యారు.

## విశ్వవిద్యాలయ భూములను పరిశీలించిన లాండ్స్ ఎంక్వయిరీ కమిటీ

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 19 ప్రభాతవార్త :*



విశ్వవిద్యాలయ భూముల పరిరక్షణలో భాగంగా ఏర్పాటు చేసినలాండ్స్ ఎంక్వయిరీ కమిటీ" ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించినట్టు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా విశ్వవిద్యాలయ పరిధిలో సుమారు 9కిలో మీటర్లపైగా ఉన్న కుమార్‌పల్లి, పలివేల్పుల, గుండ్లసింగారం శివార్లు పరిశీలించినట్టు, ప్రభుత్వ అధికారులు మార్క్ చేసిన ప్రాంతాలను పరిశీలించినట్టు అయన ప్రకటనలో పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, కమిటీ సభ్యులు ఆచార్య టి.మనోహర్, ఆచార్య వి.రామచంద్రం, ఆచార్య బి.సురేష్‌లాల్‌తో పాటు బిల్డింగ్ డివిజన్ సిబ్బంది ఉన్నట్లు తెలిపారు. అనంతరం వసతి గృహాలను కుడా రిజిస్ట్రార్ పరిశీలించి, బయోమెట్రిక్ విధానం పని తీరు పరిశీలించినట్టు, కామన్ మెస్‌లో లంచ్‌కుడా చేసినట్టు సంచాలకులు డాక్టర్ ఎల్. పి.రాజ్ కుమార్ వెల్లడించారు.

## కేయూ ఫార్మసీలో అంతర్జాతీయ కార్యాశాల

*ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 19 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల అధ్వర్యంలో ఈనెల 21 మంగళవారం ఉదయం10గంటల నుంచి ఒకరోజు అంతర్జాతీయ కార్యశాల డ్రగ్ డిస్కవరీ ఇన్నోవేషన్స్ అండ్ డెవలప్మెంట్ (డీడీఐడీ–2025) అనే అంశంపై నిర్వహిస్తునట్టు కార్యశాల డైరెక్టర్, ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య నీరటి ప్రసాద్ ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, గెస్ట్ అఫ్ హానర్‌గా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, కన్వీనర్‌గా డీన్ ఆచార్య గాదెసమ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు అకాహ్య జే.కృష్ణవేణి వ్యవహరిస్తారని ఆచార్య ప్రసాద్ వెల్లడించారు, ఈ కార్యశాలలో అమెరికా సంయుక్త రాష్ట్రాల నుంచి డాక్టర్ డి. సాంబరెడ్డి న్యూడ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్మెంట్" అనే అంశంపై కీలక ఉపన్యాసం చేస్తారని, డాక్టర్ ఎం.ఎస్.రెడ్డి ప్లేనరి స్పీకర్‌గా వ్యవహరిస్తారని, స్పెషల్ స్పీకర్ గా హైదరాబాద్, డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ డాక్టర్ ఎ.రామకిషన్, జాయింట్ డైరెక్టర్ డ్రగ్ కంట్రోలర్ డాక్టర్ జి.రంధాన్, ఇన్‌వైటెడ్ స్పీకర్‌గా హైదరాబాద్ క్రిస్టల్ ఓవర్సీస్ అండ్ క్లీన్ ఫోర్మేడ్ చీఫ్ ఎక్స్యటివ్ డాక్టర్ మహేష్ అరున్దాల్ వ్యవహరిస్తారని ఆచార్య ప్రసాద్ వెల్లడించారు. దీనికి సంబందించిన గోడపత్రికను వైస్‌ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, డీన్ ఆచార్య గాదె సమ్మయ్య, పాఠ్యప్రణాళిక అధ్యక్షురాలు ఆచార్య జే.కృష్ణవేణి, ఆచార్య వై.నరసింహరెడ్డి, డాక్టర్ స్వరూపరాణి, డాక్టర్ షాయేద, డాక్టర్ బి.నాగరాజు పాల్గొనట్టు ఆచార్య ప్రసాద్ వెల్లడించారు.

## సోమవారం జరుగు ప్రజావాణి రద్దు : కలెక్టర్ ప్రావీణ్య

*ప్రభాతవార్త సుబేదారి:*

అధికారులు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇదిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సర్వేలో ఉన్నందున సోమవారం జరుగు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగినదని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు గమనించగలరని కోరడమైనది

## ఆర్టీసీ కార్మికులకు భోజన ప్యాకెట్ల పంపిణీ

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను

*జనవరి 19, ప్రభాతవార్త బాలసముద్రం :*



సంక్రాంతి రద్దీని క్లియర్ చేయట కొరకు అహర్నిశలు కష్టపడుతున్న ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లకు వరంగల్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను భోజన ప్యాకెట్లను బస్టాండ్ స్టేషన్ మేనేజర్ రూంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ డి విజయభాను మాట్లాడుతూ సంక్రాంతి తిరుగు ప్రయాణికుల రద్దీని క్లియర్ చేయుటకు ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు డ్యూటీలు దిగిన వెంటనే తిరిగి డబుల్ డ్యూటీలు చేస్తూ ప్రయాణికుల రద్దీని క్లియర్ చేస్తూ వారి గమ్యస్థానాలకు చేర్చుటలో ప్రముఖ పాత్ర వహిస్తున్న డ్రైవర్ కండక్టర్ లకు భోజన విరామ సమయం ఎక్కువగా లేనందున డబుల్ డ్యూటీలు చేస్తున్న డ్రైవర్ కండక్టర్ లకు భోజన ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్ రావు, వరంగల్ టూ డిపో మేనేజర్ జ్యోత్స్న, టిఐ 2 సత్యనారాయణ, కండక్టర్లు డ్రైవర్లు పాల్గొన్నారు.

## హనుమకొండ బస్టాండ్లో సంక్రాంతి తిరుగు ప్రయాణికుల కిటకిట

### బస్టాండ్ లో సంక్రాంతి రద్దీని క్లియర్ చేస్తున్న ఆర్టీసీ అధికారులు

*జనవరి 19, ప్రభాత వార్త బాలసముద్రం :*

హనుమకొండ బస్టాండ్ లో సంక్రాంతి తిరుగు ప్రయాణికుల రద్దీ తో బస్టాండు కిటకిటలాడుతోంది. ముఖ్యంగా మంగపేట, ఏటూర్ నాగారం, ములుగు, కాలేశ్వరం, భూపాలపల్లి, పరకాల, నర్సంపేట, మహబూ బాబాద్ తదితర ప్రాంతాల నుండి హనుమకొండ బస్టాండ్ కి ప్రయాణికుల తాకిడి అధికమైంది. హనుమకొండ నుండి తిరిగి హైదరాబాదుకు అధిక సంఖ్యలో ప్రయాణికులు ఉండడంతో హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల రద్దీని క్లియర్ చేయుటకు ఆర్టీసీ అధికారులు బస్టాండ్లోనే ఉండి తగు చర్యలు తీసుకుంటూ ప్రయాణికుల గమ్యస్థానాలకు చేరే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అత్యధికంగా హైదరాబాద్ రూట్ ఈ మధ్యకాలంలో వరంగల్ టు డిపోకు వచ్చిన 74 ఎలక్ట్రికల్ బస్సులు, అందులో ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ తదితర బస్సులను ఎక్కువగా హైదరాబాద్ రూట్ లో తిప్పడంతో ట్రాఫిక్ క్లియర్ అవుతుంది. మహాలక్ష్మి పథకం తాకిడి అధికంగా ఉండటంతో ఎలక్ట్రికల్ ఎక్స్‌ప్రెస్ బస్సులను అధికంగా హైదరాబాద్ రూట్ లో త్రిప్పుతూ ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు. హనుమకొండ బస్టాండ్ లో ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) కేశరాజు భాను కిరణ్, హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్ సింగ్, వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్రావు, వరంగల్ టూ డిపో మేనేజర్ జోత్స్నా లతోపాటు హనుమకొండ వరంగల్ 1, వరంగల్ 2, డిపోల అసిస్టెంట్ మేనేజర్లు నజియా బేగం, సంతోష్ కుమార్, జ్యోత్స్న, హనుమకొండ స్టేషన్ మాస్టర్ ఏపీ కుమార్ లతోపాటు హనుమకొండ బస్టాండ్ ట్రాఫిక్ సూపర్వైజర్లు, ట్రాఫిక్ గైడ్లు పాల్గొని బస్టాండ్లో సంక్రాంతి ప్రయాణికుల రద్దీని క్లియర్ చేస్తున్నారు. ముఖ్యంగా డ్రైవర్లు, కండక్టర్లు కూడా డ్యూటీలు దిగిన వెంటనే డబుల్ డ్యూటీ చేస్తూ సంక్రాంతి తిరుగు ప్రయాణికుల రద్దీని తమ భుజం మీద వేసుకొని ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా విధులు నిర్వహిస్తున్నారు.






## దామరకుంటలో ఉచిత వైద్య శిబిరం

*కాటారం, జనవరి 19, ప్రభాతవార్త*



కాటారం మండలం దామరకుంట గ్రామంలో ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు ఆదేశాల మేరకు శ్రీపాద ట్రస్ట్ ఆధ్వర్యంలో పటేల్ ఐ కేర్ సౌజన్యంతో నిర్వహించిన కంటి వైద్య శిబిరాన్ని తాజా మాజీ సర్పంచ్ బాసాని రఘువీర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనగంటి తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి ప్రారంభించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 55 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, ఐ డ్రాప్స్ అందజేశారు. సుమారు 43 మంది రోగులకు ఆపరేషన్ నిమిత్తం రేకుర్తికి తరలించనున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, పేదలకు వైద్య సేవలు అందిస్తున్న పటేల్ ఐ కేర్ బృందాన్ని స్థానికుల అభినందించారు. ఈ కార్యక్రమంలో బాసాని రఘువీర్, ఎనగంటి తిరుపతి రెడ్డి, కోడిపెల్లి రాము, జిల్లెల సాగర్, పొనగంటి రవితేజ, మోతి నారాయణ, కోడిపెల్లి సాగర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలు కార్మిక సమస్యలను యాజమాన్యం దృష్టికి

### స్ట్రక్చర్ సమావేశంలో పలు అంశాలు

*కోల్ బెల్ట్, జనవరి19, ప్రభాతవార్త*

భూపాలపల్లి లో స్థానిక జనరల్ మేనేజర్ గారి కార్యాలయంలో జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అద్యక్షతన అన్ని డిపార్ట్మెంట్స్ మరియు మైన్స్ బీవీదీ ల తో ప్రాతిద్య సంఘం ఐ ఎన్ టి యు సి తో స్ట్రక్చర్ కమిటీ సమావేశం జరిగింది. భూపాలపల్లి ఏరియాలో సూపర్ బజార్ లో ఎలక్ట్రానిక్ వస్తువులు ఏర్పాటు చేయాలని, సింగరేణి ఉద్యోగులకు సంస్థ పెట్రోల్ బంకుల ద్వారా పెట్రోల్ సప్లై చేయాలని సూచించారు. కేటీకే వన్ ఇంక్లైన్ , కేటీకే5 ఇంక్లైన్ కి మాన్ రైడింగ్ ఎక్స టెన్షన్ చెయ్యాలి ,అలాగే కేటీకే ఓసిపి త్రీ ప్రాజెక్ట్ అండర్ గ్రౌండ్ నందు 3సీమ్ కి కొత్త మాన్ రైడింగ్ ఏర్పాటు చెయ్యాలని, ఎం.వి డ్రైవర్స్ కు బూట్స్ యూనిఫామ్ మరియు వాము కోట్స్ ను సమకూర్చాలని, అలాగే భూపాలపల్లి ఏరియాలోని అన్నీ వెహికల్స్ యొక్క కాల పరిమితి అయిపోయి నందున కొత్త వెహికల్స్ ను సమకూర్చాలని, ఏరియా వర్క్ షాప్ నందు సరి అయిన ఆఫీస్ స్టాఫ్ లేదని, ఆఫీస్ స్టాఫ్ ను సమకూర్చాలని కోరారు. అలాగే అందులో పని చేస్తున్న ఉద్యోగులకు కరోనా సమయంలో ప్లేడేలు తగ్గించడం జరిగిందని, ప్రస్తుతం మెయింటెనెన్స్ ఏరియాలు ఎక్కువగా ఉన్నందున ప్లేడేలను సంఖ్య పెంచాలని, ఎస్ డి ఎల్ ఆపరేటర్స్ మరియు బంకర్ చైన్ మెన్ ప్రమోషన్లు చాలా రోజుల నుండి ఇవ్వడం లేదు. కానీ వారికి యాక్టింగ్ మాత్రం కల్పిస్తున్నారని, వెంటనే ప్రమోషన్స్ ను ఇప్పించాలన్నారు. ఆల్ మైన్స్ మీద ఉన్నటువంటి షెడ్లను మరమ్మత్తు చేయాలి అలాగే డస్ట్ సప్రేషన్ సిస్టమును కొనసాగించాలని, సింగరేణి ఉద్యోగుల పిల్లలకు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రొడక్షన్ పీరియడ్ లో ఇంతకు ముందు ఉన్నటువంటి స్పెషల్ ఇన్సెంటివ్ విధానాన్ని కొనసాగించాలి వీటి ద్వారా ఆబ్సెంటిజం కూడా తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి , స్ట్రక్చర్ కమిటీ సభ్యులు బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన జనరల్ మేనేజర్ ఇతర అధికారులకు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మరియు ఐ ఎన్ టి యు సితో మాత్రమే కార్మిక సమస్యలు తీరుతాయి అనడం లో ఎలాంటి సందేహం లేదని కార్మికులు గమనించి ఐ ఎన్ టి యు సి యూనియన్ కు పూర్తి మద్దతు తెలపాలని భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి కోరారు.

# జోరుగా అక్రమ మట్టి దందా

**ప్రభుత్వ కార్యాలయాలకు కూతవేటు దూరంలో మట్టి దందా**

**పట్టపగలు చెరువులో జెసిబి తో తవ్వకాలు**

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**

*మల్హార్ రావు, జనవరి 19, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో గల చెరువులలో అక్రమ మట్టి దందా జోరుగా సాగుతోంది. నీరు తగ్గడమే తరవుగా జెసిబి లతో మట్టిని తవ్వుతూ పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో నింపుతూ ప్రైవేటు కమర్షియల్ స్థలాలకు మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ కార్యాలయాలైన తహసిల్దార్ కార్యాలయం మరియు ప్రజా పరిషత్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ప్రధాన రహదారికి అనుకొని ఉన్న ఎర్రగుంట చెరువులో ఆదివారం మధ్యాహ్నం మట్టిని తరలిస్తున్నారు. గురువారం నుండి రాత్రిపూట సాగిన దందా ఆదివారం



మాత్రం పట్టపగలే రంగంలోకి దిగారు.గతంలో ఇదే గ్రామంలో ఇదే చెరువులో జెసిబి తీసిన గుంతలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన జరగగా ఇదే గ్రామంలో మరో చెరువులో జెసిబి తవ్విన గోతులలో పడి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు చిన్నారులు మృతి చెందడం జరిగింది. సంఘటన జరిగిన కొద్ది రోజులు హడావిడి చేసిన అధికారులు ప్రస్తుతం చెరువులపై దృష్టి సాధించకపోవడంతో అక్రమంగా మట్టి దందా చేస్తున్న కొందరు వ్యక్తులకు అదే అదునుగా మారింది. తాడిచర్ల గ్రామానికి చెందిన ఒక జెసిబి యజమాని తన జెసిబి మరియు ట్రాక్టర్లతో ఈ దందా కొనసాగిస్తున్నట్లు స్థానికంగా ప్రజలు చెబుతున్న కథనం. అంత పెద్ద సంఘటన జరిగి ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు పసిపిల్లల మృతి చెందిన సంఘటన నుండి అధికారులు ఎలాంటి పాఠం నేర్చుకోకపోవడంపై ప్రజలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలంలో సాధారణ రైతులు తమ పంట పొలాలను సారవంతం చేసుకొనుట కొరకు చెరువు మట్టిని తరలిస్తే అడ్డుకొని నానా హడావిడి చేసే రెవెన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు రాత్రి పగలు తేడా లేకుండా జెసిబి తో అందరూ చూస్తుండగా ప్రధాన రహదారిపై మట్టని తరలిస్తుంటే తమకు ఏమీ తెలియదు అన్నట్లు వ్యవహరించడం పట్ల ఆంతర్యం ఏమిటో మరి. ఇదిలా ఉండగా చెరువులో మట్టిని తీసి తరలిస్తున్న సమయంలో సదరు చెరువుకు అతి సమీపంలో ఉన్న జెన్కో పునరావస కాలనీ లోనే కాటారం సబ్ కలెక్టర్ ఉండడం గమనార్హం. ఇప్పటికైనా ఇరిగేషన్, రెవెన్యూ మరియు పోలీస్ శాఖ అధికారులు స్పందించి రవాణాను అరికట్టాలని తద్వారా చెరువులలో పడే మృతి చెందుతున్న మనుషుల మరియు పశువుల ప్రాణాలు కాపాడాలని కోరుకుందాం.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి

*చిట్యాల, జనవరి 19 ప్రభాతవార్త :*

మండలంలోని పలు గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను ఆదివారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. జూకల్ గ్రామానికి చెందిన మొలుగూరి సారమ్మ, చిదిరాల వెంకట్ రెడ్డి లు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి ఓదార్చారు. అలాగే మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ కుమార్తె నవ్య మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,



ఓదార్చారు. మండల కేంద్రానికి చెందిన మూసాపురి లక్ష్మి, పెరుమాండ్ల జగన్ లు ఆరోగ్యంతో మృతిచెందగా మృతుల కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజీ ఎమ్మెల్యే వెంటా మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్, మండల నాయకులు ఏ రుకొండ రాజేందర్, పుట్టపాక మహేందర్, జంబుల తిరుపతి, రాజమోళి, స్వామి దాస్, కుదారి రవి, స్వామి, పిట్ట సురేష్ బాబు, చిలుముల రమణాచారి, దామర రాజు, పెరుమాండ్ల రవీందర్, ఆరేపల్లి సమ్మయ్య, ఏలేటి రాజు, మధుకర్, రవీందర్, మూసాపురి రవీందర్, ఉప్పుల తిరుపతి, మర్రి నరేష్, అన్న శ్రీనివాస్, తాటిపల్లి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**నోడల్ అధికారి గైర్హాజర్ పై ఎమ్మెల్యే ఆగ్రహం**

**ప్రభుత్వ పథకాల అమలు పారదర్శకంగా చేపట్టాలి**

**ఫీల్డ్ వెరిఫికేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు**

*చిట్యాల, జనవరి 19 ప్రభాతవార్త :*

విధుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి నాలుగు పథకాలను అమలు చేయబోతున్న నేపథ్యంలో మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేలు జరిపి లబ్ధిదారులను ఎంపిక చేయానీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న క్షేత్రస్థాయి సర్వేలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లు వేరువేరుగా శనివారం తనిఖీలు చేపట్టారు. మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ



శివారు చెంచుపల్లిలో జరుగుతున్న క్షేత్రస్థాయి సర్వేలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా మండల నోడల్ అధికారి బీసీ సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య అందుబాటులో లేకపోవడంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తే ఉపేక్షించేది లేదని, శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా వ్యవహరించడం సరైంది కాదని , అతనిపై పై అధికారికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 21 నుండి 26 వరకు క్షేత్రస్థాయి సర్వేలు జరిపించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలను పూర్తిచేయాలని సంకల్పించింది. నాలుగు పథకాలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు చేయాలని సంకల్పంతో ఉంది. ఇదిలా ఉండగా మండలంలోని లక్ష్మిపురం తండా, తిరుమలాపూర్ గ్రామాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ క్షేత్రస్థాయిలో జరిగే సర్వేను పరిశీలించారు. సర్వే పూర్తిస్థాయిలో పారదర్శకంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ప్రభుత్వం తీసుకు వస్తున్న సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేసి నేటి నుండి గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందేలా ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు, గ్రామస్తులు సమన్వయంతో పనిచేయాలనీ కోరారు. అయితే మండల నోడల్ అధికారి సెలవుల్లో ఉన్నట్లు గా తెలుస్తోంది, ఇన్ చార్జి అధికారినిగా సిడిపిఓ మల్లేశ్వరి ని నియమించినట్లుగా తెలుస్తోంది. ఎమ్మెల్యే తనిఖీ సందర్భంగా ఇంచార్జ్ అధికారిని మల్లేశ్వరి సైతం అందు బాటులో లేదని అధికారులు చెబుతు న్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లుగా భావిస్తున్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ హేమ, ఎంపీడీవో, ఆర్ఐ రాజు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గూట్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి సర్వే అధికారులు, గ్రామస్తులు ఉన్నారు.

# కార్పోరేట్ల తొత్తులా వ్యవహరిస్తున్న బిజెపి



## హన్మకొండ వార్త

### కార్మికులు,రైతాంగంపై బిజెపి దాడి చేస్తోంది

### హనుమకొండలో కార్మిక కర్శక మైత్రి జిల్లా సదస్సు

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్

*జనవరి 19, ప్రభాతవార్త బాలసముద్రం :*

కేంద్రలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకు తొత్తులా వ్యవహరిస్తూ కార్మికవర్గం,రైతాంగంపై దాడిని తీవ్రం చేసిందని, దీనిని ప్రజలంతా ఐక్యంగా తిప్పికొట్టాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ లోని సుందరయ్య భవన్ లో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక కర్షక ఐక్యతా దినోత్సవ జిల్లా సదస్సు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవ రెడ్డి జరిగింది. ఈ సదస్సు లో ముఖ్య వక్త గా రాగుల రమేష్ మాట్లాడుతూ కార్మికులకు కనీసవేతనాలు, రైతాంగానికి గిట్టుబాటు ధరలు, వ్యవసాయ కార్మికులకు సమగ్రచట్టం వంటి వాటితో పాటు మొత్తం 13 డిమాండ్ల పరిష్కారం కోసం 1982 జనవరి 19న దేశవ్యాప్తంగా కార్మికవర్గం మొదటిసారి జాతీయ సమ్మె నిర్వహించింది. కేంద్ర కార్మిక సంఘాలతో పాటు, ప్రభుత్వ రంగ ఫెడరేషన్లు, ఉద్యోగుల అసోసియేషన్లు, రైతాంగం, వ్యవసాయ కార్మికులు లక్షలాదిగా ఇందులో పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలిపారు. ఈ ఆందోళనను అణచివేయటానికి నాటి కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్భంధాన్ని ప్రయోగించింది. అనేక రాష్ట్రాల్లో ప్రదర్శనలు చేస్తున్న వారిపై కాల్పులు జరపటంతో 10 మంది అమరులు అయ్యారని, నాటి నుండి ప్రతియేటా జనవరి 19న కార్మిక, రైతు సంఘాలు ఐక్యతాదినం పాటిస్తున్నాయని ఆయన తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తిరోగమన, కార్పోరేట్ అనుకూల విధానాల వలన దేశం పరిస్థితి అన్ని రంగాల్లో దిగజారిందని, అంబానీ, అదానీ వంటి కార్పోరేట్లకు దేశసంపదను కట్టబెట్టి కార్మికులు, రైతాంగం, పేదల బ్రతుకులను నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న కార్మికచట్టాలను కాలరాస్తూ కార్మిక వర్గాన్ని యజమానులకు బానిసలుగా మార్చేలా 4 లేబర్ కోడ్ లు తెచ్చిందని,దీనితో కనీసవేతనాలు, పనిగంటలు, ఉపాధి భద్రత, పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ. వంటి పథకాల అమలు ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు. ప్రభుత్వం అండ చూసుకొని యజమాన్యాలు తమ దోపిడీని తీవ్రం చేశారని, వారానికి 90 గంటలు పనిచేయాలని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని, వ్యాపారాల్ని కూడా కార్పోరేతీకరణ చేసి రైతాంగాన్ని, చిన్న వ్యాపారులను దెబ్బతీస్తోందని, రైతాంగం సంవత్సరం పాటు పోరాడి రైతు వ్యతిరేక 3 వ్యవసాయ నల్లచట్టాలను తిప్పికొట్టారని అయినా మోడీ ప్రభుత్వానికి బుద్ధి రాలేదని విమర్శించారు..రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు మాట్లాడుతూ భార త రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్. అంబేద్కర్ను సైతం అవమానపరుస్తూ పార్లమెంట్లో కేంద్ర హోంమంత్రి వ్యాఖ్యానించటం గమనిస్తే ఏకంగా భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేయటానికి పూనుకున్నదని స్పష్టమోతోందన్నారు. అన్ని వ్యవస్థలను ధ్వంసం చేసి ప్రపంచంలో దేశప్రతిష్టను దిగజార్చటమే కాక, జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను హరించి నిరంకుశ పాలనకు ప్రయత్నిస్తోందని, మతాల మధ్య గొడవలు సృష్టించి ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తోందని, ఆర్.ఎస్.ఎస్.అజెండానే నేడు బిజెపి ప్రభుత్వం అమలుచేస్తోందని విమర్శించారు. బిజెపి మోడీషా విధానాలు దేశాన్ని తిరోగమనం వైపుకు నెడుతున్నా మన రాష్ట్రంలోని అధికార పార్టీ కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్పార్టీలు మిన్నకున్నాయని వారు ఎవరి ప్రయోజనాలకోసం ఇలా వ్యవహరిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు.1982 సమ్మె సందర్భంగా ప్రాణాలర్పించిన అమరవీరుల పోరాట స్పూర్తితో కార్మిక కర్షక ఐక్యతను మరింత పటిష్టం చేసి అన్ని తరగతుల ప్రజలను కలుపుకొని కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీల అవకాశవాద వైఖరిని ఎండగట్టాలని కోరారు ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్షులు టీ ఉప్పలయ్య ఆఫీస్ బేరర్స్ జి ప్రభాకర్ రెడ్డి బోట్ల చక్రపాణి మెట్టు రవి పుల్ల అశోక్ ఎన్.రజిత బి.మహేష్ పెండ్యాల రవి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏ బిక్షపతి చంద్రమోళి అజీమా పద్మ రైతు నాయకులు నాగరాజు లతోపాటు కార్మికులు పాల్గొన్నారు.



## అన్నదాతల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

### మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్

*పరకాల జనవరి 19 (ప్రభాత వార్త )*



ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గం రైతు భరోసా కింద పెట్టుబడి సాయం ఎకరాకు ఏడాదికి రూ.12,000 ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదికి ఎకరాకు పదివేలు మాత్రమే ఇచ్చేదని, కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 నుండి ఏడాదికి ఎకరాకు రూ.12000 ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరిట గుట్టలకు, రోడ్లకు, ఇళ్ల స్థలాలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, సాగుకు వినియోగంలో లేని భూములకు ఇచ్చి రాష్ట్ర ఖజానాను దోచుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నదాతలతో పాటు భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలను ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించి నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పాటు పడుతుందని ఆయన పేర్కొన్నారు. అన్నదాతలతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం వివిధ సంక్షేమ పథకాల రూపకల్పన జరుగుతుందని, త్వరలోనే అమలు జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రభుత్వం మనుగడ కోసం ప్రజల ఆశీర్వాదాలు కాంగ్రెస్ పార్టీకి ఉంటాయని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయం అన్నారు.

## కనిపించని ప్రత్యేక అధికారుల పాలన తిరగరు సమస్యలు పట్టించుకోరు

### గ్రామాల్లో పరిష్కారం కానీ సమస్యలు

*(పరకాల ప్రభాతవార్త )*

సర్పంచుల ఎంపిటిసి జడ్పిటిసిల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారుల పాలన అమలు చేస్తుంది. స్థానిక సంస్థల సర్పంచ్ ఎంపిటిసిల ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం ఆలస్యం చేయడంతో ప్రత్యేక అధికారుల పాలనలో సమస్యలు పరిష్కరించడంలో ప్రత్యేక అధికారులు గ్రామాల్లో సరిగా తిరగడం లేదని సమస్యలపై దృష్టి పెట్టడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. మండల ప్రత్యేక అధికారితో పాటు గ్రామ పంచాయతీలకు పంచాయతీ ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. కానీ గెస్ట్ అధికారులకు నియమించడంతో వారి పనుల్లోనే అధికారులు బిజీ బిజీగా ఉండడంతో గ్రామాల్లో సక్రమంగా తిరగటం లేదని సమస్యలు పట్టించుకోవడం లేదని ప్రజలు కోరుకుంటున్నారు. మండలంలో 10 గ్రామ పంచాయతీలు ఉండగా ఒక్కొక్క పంచాయతీకి సర్పంచ్ స్థానంలో ఒక్కొక్క ప్రత్యేక అధికారి నియమించాలి కానీ మండలంలో గజిటెడ్ అధికారుల కొరత ఉండడంతో ఒక్కొక్క గజిటెడ్ అధికారికి రెండేసి పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా నియమించారు. జెడ్పిటిసి స్థానంలో మండల ప్రత్యేక అధికారిగా ఆర్డీవో నారాయణ ను నియమించారు. అయితే ప్రత్యేక అధికారులుగా నియామకమైన అధికారులు వారి ఒరిజినల్ విధులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రత్యేక అధికారుల సేవలపై అంతగా పట్టించుకోవటం లేదనే విమర్శలు వస్తున్నాయి. గ్రామాల్లో ప్రజల సమస్యలు వారికి పట్టణనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. సర్పంచులు ఎంపిటిసిలు ఉన్నప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ పంచాయతీలో స్థానికంగా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లేవారని ఇప్పుడు ప్రత్యేక అధికారులు సమస్యలపై పట్టించుకోవటం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. స్థానిక సమస్యల ఎన్నికలు జరిగే వరకూ ప్రత్యేక అధికారుల పాలన ఇలాగే కొనసాగుతే ప్రజల సమస్యలు తీరేదేలా అని ప్రజలు పేర్కొంటున్నారు. విధులను సక్రమంగా నిర్వహించేలా ప్రజల సమస్యలు పరిష్కరించేలా చూడాలని కోరుతున్నారు.

## ఆటో కార్మికులతో 30 ఏండ్ల అనుబంధం

### మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

*జనవరి 19, ప్రభాతవార్త బాలసముద్రం :*

బాలసముద్రంలోని బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఆదివారం రోజున త్రిచక్ర పొదుపు మరియు పరస్పర సహాయ సహకార సంఘం 4వ మహాసభ కార్యక్రమ నిర్వహ ణకార్యక్రమాన్ని సంఘం కో ఆర్డినేటర్ నేరెళ్ల రవీందర్ రెడ్డి, అధ్యక్షులు ఈసంపెల్లి సంజీవ సంయుక్తంగా నిర్వహించారు. మొదట సహకార రంగం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాసభ కార్యక్రమ ప్రారంభంలో చనిపోయిన ఆటో కార్మికులకు నివాళులు అర్పించారు. అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... కరోనా కష్టకాలంలో ఆటో కార్మికులకు అండగా నిలిచామని అన్నారు. ఒక్కరి కోసం అందరం అందరి కోసం అనే నినాదం త్రిచక్ర సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. నాడు సొసైటీ కొద్ది మందితో మొదలై... వేల మందికి చేరుకుందని, నేడు సంఘం సంపద దాదాపు మూడున్నర కోట్లకు చేరుకుందని తెలిపారు. ఆటో కార్మికుల జీవితాలు మార్చేందుకే సొసైటీని బలోపేతం చేశానని అన్నారు. ఆటో కార్మికుల కుటుంబాలకు అండగా, వారి యోగక్షేమాల్లో, మంచి చెడుల్లో తోడుగా, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. త్రిచక్ర సొసైటీని రాష్ట్రంలోనే ఆదర్శమైన సొసైటీని చేసేందుకు భవిష్యత్‌లో మరింతగా కృషి చేస్తామని తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో సభ్యులకు రుణాలు, బీమా, ఇతర సౌకర్యాలతో పాటు రానున్న రోజుల్లో ఆటో కార్మికులకు అవసరమైన సేవలన్నీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని వివరించారు. గతంలో ఆటో కార్మికులు రుణాలకు ఇబ్బందిపడేవారని, నేడు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రిచక్ర సొసైటీ ఆధ్వర్యంలో సులభంగా రుణాలు అందించడం జరుగుతోందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్ గారి హయాంలో ఆటో కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రె స్ పాలనలో ఆటో కార్మికుల జీవితాలు ఆగం అయ్యాయని విమర్శించారు. ప్రపంచీకరణ నానాటికీ పెరుగుతున్న క్రమంలో సముహాలను కాపాడేందుకు సహకార రంగం దోహదపడుతుందని అన్నారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు 20 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. సంఘం బాధ్యులు సంఘం రిపోర్ట్‌ను చదివి వినిపించారు. అనంతరం సంఘం ఆర్థిక నివేదికను సభ్యులకు వివరించారు. కార్యక్రమ చివరిలో చనిపోయిన ముగ్గురు సంఘ సభ్యుల కుటుంబాలకు(సభ్యునికి రూ.1లక్ష ) 3 లక్షల విలువైన బీమా చెక్కులను అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. సంఘం సభ్యులకు



బహుమతులు అందించారు. కార్యక్రమంలో కాకతీయ కో ఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపల్ యాకుబ్ నాయక్, అధ్యాపకులు రాజయ్య గారు, త్రిచక్ర సంఘ ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్ రెడ్డి, కోశాధికారి చీకటి కుమార్, డైరెక్టర్లు కలకోట్ల జయరాం, బొల్లం సంజీవ, గుండా రమేష్, సభ్యులు రవీందర్, చక్రపాణి, గణేష్, దేవేందర్, సంజీవ , ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు



ఇది నిరంతర ప్రక్రియ.

దరకాస్తూ చేసుకొని వారి నుండి దరకాస్తూ స్వీకరిస్తాం.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంధించుటకు చర్యలు తీసుకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బం దికి, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు,మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, పరిగణనలోకి తీసుకుంటామని, మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు.ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరకాస్తూ చేయని వారు దరకాస్తూ చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.

# నాణ్యత ప్రమాణాలతో చెరువు శాశ్వత నిర్మాణ పనులు చేయాలి

అధికారులు పనులను పర్యవేక్షించాలి

**ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :** ..మారేడు గుండ చెరువు శాశ్వత నిర్మాణ మరమత్తు పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటిపారుదల శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క నాణ్యత ప్రమాణాలతో మారేడు గుండ చెరువు శాశ్వత నిర్మాణ మరమ్మతు పనులు చేపట్టాలని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు అన్నారు. ఈ రోజు వేంకటా పూర్ మండలం లోని లక్ష్మీ దేవి పేట గ్రామంలో 2 కోట్ల 86 లక్షల రూపాయల తో మంజూరు అయిన మారేడు గుండ చెరువు శాశ్వత నిర్మాణ పనులను ప్రారంభించిన మంత్రి వర్యులు సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు ఏళ్ల క్రితం అకాల వర్షాల తో మారేడు గుండ చెరువు కట్ట పూర్తిగా తెగి ప్రాణ నష్టం తో పంటలు కూడా పూర్తి గా దెబ్బతీయడం జరిగింది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలతో పనులు చేయాలని అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షించాలి లేక పోతే అధికారుల పై చర్యలు తీసుకుంటామని ఈ వర్ష కాలం లోపు రైతులకు అందు



బాటులోకి తీసుకురావాలని అలసత్వం వహిస్తే సహించేది లేదని మంత్రి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఐఎఎస్ గారు మరియు ఏఎస్పీ ఏటూరు నాగారం, సంబంధిత అధికారుల తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ గారితో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ పోరాటం

ఈనెల 21న నల్లగొండలో రైతుల పక్షాన రైతు మహాధర్నా

నియోజకవర్గం నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలి

బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,

మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ, జనవరి 19, ప్రభాతవార్త:** రుణమాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ ఈనెల 21వ తేదీన నల్లగొండలోని గడియారం సెంటర్ లో రైతు మహా ధర్నాకు నియోజకవర్గం నుంచి రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహా ధర్నాకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పలువురు నాయకులు రానున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీ పేరుతో మోసం చేసిందని , రైతు భరోసా రూ. 15 వేలకు హామీ ఇచ్చి ఇప్పటివరకు ఇవ్వకుండా మాయమాటలతో ప్రజలను మోసం చేస్తూ తీరా రూ. 12 వేలకు తగ్గించిందన్నారు. వ్యవసాయ రంగంలో కరెంటు కోతలు పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. యాసంగి సమయంలోనే యూరియా కొరత ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హాయంలో రైతులను రాజును చేయాలని చూస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను దగా చేస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి అధికారమే ముఖ్యం కాదని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తాము పోతామన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను మోసం చేసిందే కాక ఇచ్చిన 420 హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రశ్నించే వారిపై దాడులు చేసేలా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండ కట్టాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. ఏడాది గడిచిన ఇచ్చిన 6 గ్యారంటీల ఊసే లేదన్నారు. కెసిఆర్ గొప్ప ఆశయంతో రైతుబంధు పథకం తీసుకువస్తే రైతులను నట్టేట ముంచుతూ ఎగనామం పెడుతుందని చెప్పారు. గ్రామస్థాయి నేతల నుంచి మంత్రుల వరకు దోచుకు తినడంతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెడుతూ తిట్ల దండకం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగం పాలిట శాపంగా మారి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ రైతులను బాధ పెడుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ కు రైతులు తగిన బుద్ధి చెప్పక తప్పదు అన్నారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, వెలుగురి వల్లపు రెడ్డి, రాజినేని వెంకటేశ్వరరావు, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, జరుపుల లోక్యా నాయక్, రెటి నేని ముత్యపు రావు, కేసాని లింగారెడ్డి, నీల రవికుమార్, బుజ్జిని సాగర్ రావు, మాధవరం జనార్దన్ రావు, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్కమల్ల బాలయ్య, బొడ్డుపల్లి కృష్ణ, శంకర్ నాయక్, లక్ష్మీపతి, ప్రసాద్, లోహిత్ రెడ్డి, మోహన్ కృష్ణ, తులసి రామ్, ఎర్ర యాదగిరి, అరె కంటి రాములు, వెంకటయ్య, ఇలియాస్ పటేల్, రవీందర్, కృష్ణారెడ్డి, పొట్ట మధు తదితరులు పాల్గొన్నారు,



# బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కో కన్వీనర్ ఎరుకల మల్లేష్ గౌడ్

*కట్టంగూర్, జనవరి 19, ప్రభాతవార్త*

బీసీ రాజ్యాధికార సమితి నల్లగొండ జిల్లా కో కన్వీనర్ గా కట్టంగూర్ మండలం కేంద్రానికి చెందిన ఎరుకల మల్లేష్ గౌడ్ ను నియమిస్తూ బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ లింగంపల్లి చిరంజీవి నియామక పత్రాలను అందజేశారు. ఈ మేరకు ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీసీ భవన్ లో జరిగిన సమావేశంలో ఇట్టి నియామక పత్రాన్ని ఎరుకల మల్లేష్ గౌడ్ కు అందజేశారు. మల్లె బోయిన పరమేష్, దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ కర్ణకంటి కిరణ్ లను అధికారికంగా నియమించారు. ఈ సందర్భంగా ఎరుకల మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ బీసీలంతా ఇకనైనా మేలుకొని స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల విజయాల కొరకు జనాల్లోకి వచ్చి వారి విజయానికి సహకరించ వలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దాసరాజు జయరాజు, మల్లేష్ గౌడ్, పరమేష్, కిరణ్, నక్క వెంకన్న పాల్గొన్నారు.

# ములుగు వార్త

## నేటి ప్రజావాణి రద్దు

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

*ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :*



అధికారులు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సర్వేలో ఉన్నందున సోమవారం జరుగు ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగినదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున జిల్లా ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించ గలరని కోరుతూ, సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి వినతులతో రావొద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉపాధ్యాయుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు

*ములుగు, జనవరి 19, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కేంద్రంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో గణితశాస్త్రం బోధించిన ఉపాధ్యాయుడు నూనె రవీందర్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. 19992001 విద్యా సంవత్స రంలో విద్య నభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున ఉపాధ్యాయుడు నూనె రవీందర్ వారి స్వగృహంలో కుటుంబ సభ్యులకు 1,85,000/ ఆర్థిక సహాయం అందించారు. విద్యా బుద్దులు నేర్పించిన గురువు అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పూర్వ విద్యార్థుల పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. ప్రైవేటు కళాశాలలో విద్యాబోధన చేస్తూ కుటుంబాన్ని పోషించిన గురువు ఆర్థిక స్థోమతను తెలుసుకున్న పూర్వ విద్యార్థులు వారి వంతు సహాయం చేయడం పలువురు అభినందించారు. వివిధ వృత్తులలో పనిచేస్తున్న పూర్వ విద్యార్థు లు సంఘటితమై వారి వంతు సహాయం కుటుంబానికి అందించడం పలువురికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని ఆ కళాశాల కరస్పాండెంట్ సాంబయ్య ఉపాధ్యాయులు రాజిరెడ్డి, విద్యాసాగర్ లు అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యాసం రాజ్ కుమార్, వంగల వేణు. మహమ్మద్ చాంద్ పాష, రఫిక్, సంతోష్, ప్రభాకర్, రజిని తదితరులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే 143 నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షునిగా పోలగోని లక్ష్మీకాంత్ నియామకం

*నల్లగొండ ప్రభాతవార్త జనవరి 19*

టీయూడబ్ల్యూజే 143 నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా మునుగోడు మండలం చీకటిమామిడి గ్రామానికి చెందిన పొలగోని లక్ష్మీకాంత్ ను నియమిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ తెలిపారు. ఆదివారం జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నియామక పత్రాన్ని అందజేసి మాట్లాడుతూ గట్టుప్పల్ మండల ఆంధ్రజ్యోతి విలేఖరిగా పనిచేస్తున్న లక్ష్మీకాంత్ అనుభవాన్ని సంఘం బలోపేతానికి వినియోగించుకోవాలని ఉపాధ్యక్షునిగా నియమించినట్లు ఆయన తెలిపారు. మునుగోడు నియోజకవర్గంతో పాటు నల్లగొండ జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతోపాటు సంఘం బలోపేతానికి శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ సమావేశంలో రాంప్రసాద్,శివ ,సల్వాది జానీ, దండెంపల్లి రవికుమార్ గౌడ్ ,సీనియర్ జర్నలిస్టులు కోడి రాములు, జీడిమడ్ల బాబు,కుంభం ఇంద్రసేనారెడ్డి, మేడి అశోక్, రెడ్డి మల్ల వెంకట్, జిట్టగోని వెంకటేష్,దుబ్బ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట మండలంలో గ్రామ సభలు. ఎం పీ డీ ఓ,

*మంగపేట జనవరి19, ప్రభాత వార్త.*

మండలంలోని 25 పంచాయతీలలో ఈ నెల 21 నుండి 24 వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల కొరకు గ్రామ సభలను నిర్వహించి గ్రామ సభల్లో లబ్ది దారులను ఎంపిక చేసి అందరి ఆమోదం మేరకు లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో భద్రు ఆదివారం తెలిపారు. విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొత్తలో ప్రజాపాలనలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్ కార్డుల కొరకు ధరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికను ఇటీవల సమగ్ర కుటుంబ సర్వేలో ఇంటింటా సర్వే చేసి లబ్ధిదారుల ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 16 నుంచి 20 వరకు మండల అధికారుల ఆధ్వర్యంలో రెండో సారి ఫీల్డ్ సర్వే నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశామని, వారి



ఎంపికకు సంబంధించి ఈ నెల 21 నుంచి 24 వరకు 25 పంచాయతీలలో రెవెన్యూ, అగ్రికల్చర్, పంచాయతీరాజ్ అధికారులు గ్రామ సభలు నిర్వహించి ప్రజల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. గ్రామసభలు జరిగే తేదీలలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సభలకు హాజరై లబ్ది దారుల ఎంపికకు సహకరించాలని కోరారు. గ్రామ సభలు ముగిసిన అనంతరం కూడా అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డుల, రైతుభరోసా లబ్దిదారుల ఎంపిక నితంతర ప్రక్రియగా ఉంటుందని ఆయన తెలిపారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఏటూరునాగారం వార్త

## సూర గొండయ్య గుట్టలో ఎన్నోఅద్భుతాలు !!

**ఎపి పరిశోదక బృందం సందర్శన,**
**రాతిగుహలు ఏసుశిలువలు ఎంతో అద్బుతం**
**ప్రభుత్వం పర్యాటక కేంద్రంగ చేయాలి**



**తాడ్వాయి ప్రభాతవార్త(19 జనవరి)** మండలంలోని దామోరవాయి సమీపంలో గల సూరగొండయ్య గుట్టలో ఎన్నెన్నో అద్బుతాలు ఉన్నాయని తెలిపారు. దట్టమైన అడవిలొ గుట్టపై రకరకాల చిత్ర,విచిత్రాల గుహలు ఉన్నాయి. ఇందులోఏకాలనాటివొ రాతివస్తువులు కనిపిస్తున్నాయన్నారు. కర్నూలుకు చెందిన పరిశోదక కళాశాల పరిశోదక విద్యార్థులు ఈగుట్టను సందర్శించి పలువిషయాలు తెల్సుకున్నారు. దామోరవాయి ఊరి చివం నుంచి కొద్దిదూరం దాకనె రోడ్డుఉంది. ఆతర్వాత గుట్టదాక కాలినడకన వెల్లాల్సి వస్తుంది. గుట్టవద్దకూడ తాగునీరు లేకఇక్కడికి వచ్చిన పర్యాటకులు తాగునీటి కోసం ఇబ్బంది పడవలసి వస్తుందన్నారు. అస్టెంట్ ప్రొపేసర్ శ్రీవెంకట స్వామి, అతనికుటుంబం ఈరాతిగుహల చరిత్ర, ఏసుశిలువ గుట్ట రాల్లపై చెక్కబడటం ను తెల్సినంత వరకు మోరె నాగేశ్వరరావు గైడు తెలిపారు. సౌకర్యాలు కల్పిస్తె బాగుంటుంది. పర్యాటక శాఖమంత్రులు, అధికారులు ఈగుట్టను సందర్శించి పర్యాటకులకు సౌకర్యంగా ఉండెపనులు చేపట్టాలని సూచించారు. 5 ఏండ్లుగా ఈగుట్టను పట్టించుకోవడంలేదని గైడు వాళ్లకు తెలిపారు. ఎక్కడెక్కడొ ఉన్నటువంటి ప్రదేశాలను జిల్లాకలెక్టర్ సందర్శి స్తున్నారు. కానిదామోరవాయి సూరగొండయ్య గుట్టనుమాత్రం సందర్శించక పోవడం శోచనీయంగా ఉందన్నారు.పొరుగుదేశాలనుంచి చాలా మంది పర్యాటకుల ఈగుట్టను సందర్శించి ఈగుట్టలొ గల రాతిగుహలు ఆదిమావులు అడవులలొ నివశించే నాటివిగ ఉన్నట్లుగా తెలుస్తుంది. మరొకవిధంగా కూడ అనుకుంటున్నారు. రాక్షసులు ఈగుహలను నిర్మించు కున్నట్లుంది. మరికొందరు అంటున్నారు. సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లయితె పర్యాటకులు బాగావస్తారని తెలిపారు.

## ప్రధానిమన్ కీ బాత్ వీక్షించిన బీజేపీ శ్రేణులు

*గోవిందరావుపేట ప్రభాతవార్త*



భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి నెలలో దేశ ప్రజలందరికి సందేశాన్ని ఇచ్చే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం పసర గ్రామంలో బిజెపి శ్రేణులు వీక్షించారు.ఈ కార్యక్రమం ద్వారా నరేంద్ర మోడీ మాట్లాడుతూ, దేశ ప్రజలందరు అన్ని రంగాలలో ముందుకు వెళ్ళాలని, అభివృద్ధి చెందాలని, పరిక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు భయాన్ని వదిలి పరిక్షలు మంచిగా వ్రాయాలని, తల్లి, తండ్రులకు మంచిపేరు తీసుకురావాలని, యువకులు దేశ అభివృద్ధి లో భాగం కావాలని, భవిష్యత్తు తరాలకు మంచి జీవనాన్ని ఇచ్చేలా ఉండాలని తెలిపారు. ఈ వీక్షణలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం , ములుగు అసెంబ్లీ కన్వీనర్ జాడి వెంకట్ , జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి , మేరుగు సత్యనారాయణ , వలపదాసు రవి శంకర్ , యార్లగడ్డ నాగేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

## హైవేరోడ్డు మరమ్మత్తులు ఇప్పట్లో అయ్యేనా,,?

**రోడ్డు పనులు కాంట్రాక్టర్ ఎగనామం**
**అదుపు తప్పి పడుతున్న బైకులు**
**భయ పడుతున్న ప్రయాణి కులు**
**ప్రజలకు బూషిచూపిన డోజర్ తొచదును పనులు**



తాడ్వాయప్రభాతవార్త(19 జనవరి) మండల కేంద్రమైన తాడ్వాయిలో గతంలొ వేసిన తార్ రోడ్డు పాడైయింది దీని మరమ్మత్తులు ఇప్పట్లో జరిగేనా? అనేసందేహాలు వ్యక్తం అవుతున్నాయి. సంక్రాంతిపండుగకు రెండురోజుల ముందున డోజర్ తొ కాంట్రాక్టర్ కు చెందిన గుమస్తా రోడ్డుచదును పనులు చేశాడు. పండుగకూడ దాటింది. ఇప్పటికి చదును పనులు జాడ లేదని ఆరోపనలు వస్తున్నాయి.కోట్లాది రూపాయలతొ చేపట్టిన రోడ్డుపను రోడ్డుపై పోసిన తారంతా పైకి లేసి గాడీలు పడ్డాయి. బైకులువేగంగా వెల్లితె అదుపు తప్పి పడుతున్నాయి. తరుచు ప్రమాదాలు జురుగు తున్నాయి.రోడ్డు పనులను సంబందిత శాఖ అధికారులు కూడ పట్టించుకోక పోవడం నిర్లక్షంగా ఉందంటున్నారు. రోడ్డుపనుల పేరుతొ కోట్లది రూపాయలను కొల్లగొడుతు రోడ్డు పనులను గాలికి వదిలి వేశారంటున్నారు .ప్రయాణికులకుమాత్రం పనులు చేస్తామని బూషి చూపారని అంటున్నారు.

## గుడుంబా పట్టివేత


*వాజేడు ప్రభాతవార్త*



మండల పరిధిలోని మండపాక గ్రామంలో వాజేడు పోలీసులు గుడుంబా అమ్ముతున్న వ్యక్తిని అదుపు లోకి తీసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వాజేడు ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తన సిబ్బందితో కలిసి మండపాక గ్రామంలో పెట్రోలింగ్ నిర్వ హిస్తుండగా ప్రభుత్వ నిషేధిత గుడుంబా అమ్ముతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు కావిరి సారయ్యఇంటిని తనిఖీ చేయగా 40 లీటర్ల గుడుంబా దొరికిందని ప్రభుత్వ నిషేధిత గుడుంబా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్సై లతీఫ్, హెడ్ కాన్స్టేబుల్ హరి ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మల్లూరు శ్రీహేమాచల గుట్టపై ఏఎస్పీ దంపతులు

*మంగపేట జనవరి19, ప్రభాత వార్త.*



మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి వారిని ఆదివారం ఏటూరునాగారం ఏ ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ దంపతులు దర్శించుకున్నారు. ముందుగా అలయ సాంప్రదాయం ప్రకారం అలయ అర్చకులు స్వాగతం పలికారు తరువాత గర్భలయంలోని స్వామి వారికీ అర్చకులు వారి పేరు న అర్చన చేసి స్వామి వారి విశిష్టతను , ఆలయ చరిత్రను వివరించి ఆశీర్వాచనం చేసి శేషవస్త్రాలు, తీర్థప్రసాదలు అందచేశారు వీరి వేంట మంగపేట ఎస్ ఐ. టీవీఆర్. సూరి మరియు పోలిస్ సిబ్బంది ఉన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

గోవిందరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో198990 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనకు స్థానిక ఉన్నత పాఠశాల వేదికగా మారింది. చిన్నతనంలోనే ఆడిన పాడిన క్షణలను గుర్తుకు తెచ్చుకొని రోజంతా ఆనందంగా గడిపారు. పూర్వ విద్యార్థులు తమకు విద్యా బోధనలు నేర్పిన గురువులు శ్రీనివాసరావు ,వీరయ్య ,వెంకటరెడ్డి ,మరియు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ,ప్రధానోపాధ్యాయులు ,సోమారెడ్డి , మిద్దెను నేర్పించిన గురువులను తోలుక ఘనంగా సన్మానించారు. అదేవిధంగా అటెండర్లు రామదాసు ,షరీఫ్ ,వెంకటయ్య ను ఘనంగా సత్కరించారు , 40 ఏళ్ల తర్వాత కలిసిన వారందరూ వయస్సు పోదాము మరిచి రారా పోరా అంటూ పగలంతా అల్లదకర వాతావరణంలో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించిన ,గుత్తికొండప్రసాద్ ,పాలడుగు కిషోర్ ,పల్లేపాటి సమ్మిరెడ్డి ,ను ,ఘనంగా సత్కరించారు , ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అనగం సురేష్ , పాడియా గాంగు , రంజాన్ , ను అభినందించారు , భవిష్యత్తు కార్యక్రమం అందరూ కలిసి నిర్ణయించుకున్నారు.పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

## సీనియర్ నాయకున్ని పరామర్శించిన మండల అధ్యక్షుడు

**నార్కట్‌పల్లి, జనవరి 19 ప్రభాతవార్త** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డెగోని నర్సింహ్మా (బొంబాయి) ఇటీవలి గొంతు సంబంధించి శస్త్ర చికిత్స చేయించుకుని వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.ఆదివారం నార్కట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.పరామర్శించిన వారిలో జిల్లా నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, చిక్కుల శివ ఉన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన చేకూరి గణేష్ మాదిగ

*చిట్యాల, జనవరి 19, ప్రభాతవార్త*

హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్తున్న తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ముద్దసాని కోదండరాంను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసారు. ఎస్సీ వర్గీకరణ రాష్ట్రంలో తక్షణమే అమలయ్యే విధంగా ప్రత్యేక చొరవ తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ నాయకులు ఏర్పుల రాకేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు మాచర్ల యాదగిరి మాదిగ ఉన్నారు.

# సనాతన ధర్మంపై జరిగే దుశ్ప్రచారాన్ని సంఘటిత ఎదుర్కోవాలి

### రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు

*జనవరి 19, ప్రభాతవార్త బాలసముద్రం :*

అనాదిగా కొనసాగుతున్న సనాతన ధర్మాన్ని వ్యతిరేకించే శక్తులు ఆ ధర్మాన్ని చెడ్డవిగా చూపుతున్నాయని వాటిని సంఘటితంగా ఎదర్కోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు, బిఆర్యస్ సీనియర్ నేత కెప్టెన్ లక్ష్మీకాంతరావు పిలుపునిచ్చారు. వరంగల్ పబ్లిక్ స్కూల్ సమావేశ మందిరంలో ఆదివారంనాడు ఉదయం నిర్వహించిన ఆబోపా సం స్థ(ఆల్ బ్రాహ్మణ్ అఫిషియల్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ )తొమ్మిదవ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సనాతన ధర్మం సర్వే జన సు ఖినోభవంతు అంటే అందరి హితాన్ని కోరుతుందని ఆయన స్పష్టం చేశారు. దేవదేతలు క్షత్రియులు, ఇతర వర్గాల వారైనప్పటి వారిని కొలిచేది ప్రజలందరని అదే అందులో ముఖ్యంగా బ్రాహ్మణులు, ఇతర వర్గాల ప్రజలని తెలిపారు. కొన్ని ప్రసార మాధ్యమాలలో ఈ అంశంపై పదేపదే డిబేట్లు జరగడం సనాతన ధర్మంపై ఎవరి అభిప్రాయాలను తెలపడం జరుగుతుంది. ఈ అంశంలో వక్రీకరించి మాట్లాడే సరైన సమాదానం చెప్పాలని కోరారు. తొమ్మిది సంవత్సరాల కాలంగా ఆబోపా అనేక కార్యక్రమాలు చేపట్టి సభ్యుల మన్ననలు పొందుతున్నదని కెప్టెన్ కొనియాడారు. సభాధ్యక్షులు ఆబోపా అధ్యక్షుడు లయన్ మోత్కూర్ మనోహర్ రావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేళ సంఘంలో తమ వృత్తిలో సేవలంది ఉద్యోగ విరమణ చేసిన వారితో పాటు నిష్టాతులై వారిని ఎంపిక చేసి తగిన గుర్తింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఈ అవార్డులు కడిపికొండకు చెందిన కొండపర్తి కీ.శే.కొండర్తి మాధవరావు రిటైర్డ్ టీచర్, కొండపర్తి సుధాకర్ రావు వాయుసేన మాజీ ఉద్యోగి స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు అందచేశారని తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ గణిత శాస్త్ర మాజీ అధిపతి యస్.యస్.వి.యన్.శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణ కుటుంబాలు ఆర్థికంగా, ఉద్యోగ పరంగా నిలదొక్కుకోవాలంటే వారి ఆలోచనా విధానాలు మార్చుకోవాలని పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా జీవన విధానాన్ని అకవర్చుకోవాలని కాని పూర్వకులనుండి వస్తున్న సాంప్రదాయాలకు దూరం కాకుడదని కోరారు. ఉత్తర భారతదేశంలో అనేకమంది బ్రాహ్మణులు ఉపాధిలేక తాము ఎంచుకున్న జీవన విధానం కొనసాగిస్తున్నారని తెలిపారు. తాను ఉద్యోగ విరమణ చేసిన తరువాత ఎక్కువ సమయాన్ని పేద వారికి తనకున్న పరిజ్ఞానాన్ని పెంచేందుకు అదేవిధంగా అష్టావధానాలకొరకు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. వాయు విభాగానికి చెందిన శ్రీహర్ష తన ఉద్యోగ జీవితంలో వాయుసేన ద్వారా దేశానికి సేవలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది వద్దిరాజు వెంకటేశ్వర రావు, సీనియర్ జర్నలిస్టు పి.వి.మదన్ మోహన్, చిట్టంపల్లిరవీందర్ రావు, కొండపర్తి రవీందర్, శ్రీనివాసరావు ముసిపట్ల, మోత్కూరి వెంకట్, ప్రవీణ్, జితేందర్రావు, మహేందర్, ప్రవీణ్, ధరణీధర్ రావు, ముదిగొండ యస్ శర్మ, రంగారావు మల్లంపల్లి, కొండపర్తి శ్రీధర్ ,ఇందిరాదేవి, రమాదేవి, మంజుల, ప్రభతులు పాల్గొన్నారు.






# అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చేయాలి: కలెక్టర్

*దుగ్గొండి, జనవరి 19, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందే విధంగా పకడ్బందీగా సరేను చేయాలని జిల్లా కలెక్టర్ డా.సత్యశారద అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఆదివారం రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే బృందాల పనితీరును తనిఖీ చేశారు. సర్వేలో తప్పులు లేకుండా బాధ్యతతో పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ప్రతి లబ్ధిదారుని వివరాలను పరిశీలించి అవసరమైన సమాచారంను నమోదు చేయా లన్నారు. సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో రాంరెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఎంపిడివో డా.లెక్కల అరుందతి, ఎంఆర్వో రవిచంద్రారెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి కిష్టయ్య, ఏఈవో రాజేష్, రాజేందర్ పాల్గొన్నారు.

# ముగిసిన పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్

### సిటి ఆర్మ్మాడ్ రిజర్వ్ విభాగం ఒవరాల్ ఛాంఫియన్

*వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ వార్షిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025లో సిటి ఆర్మ్మాడ్ రిజర్వ విభాగం 125 పతకాలను గెలుచుకోని ఒవరాల్ చాంఫియన్ షిప్ సాధించగా, ఈస్ట్జోన్ 51, సెంట్రల్ జోన్ 50, వెస్ట్జోన్ 19, ఇతర విభాగాల జట్టు 21 పతకాలను గెలుచుకున్నారు. ఈ నెల 17వ తేది తారీకు నుండి మూడురోజుల పాటు హనుమకొండ జవహర్లాల్ నేహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న వరంగల్ కమినరేట్ పోలీసుల క్రీడలు ఆదివారం విజయవంతంగా ముగిసాయి. ఈ క్రీడల ముగింపు రోజైన ఆదివారం నిర్వహించిన ముగింపు వేడుకలకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్బంగా వరంగల్ పోలీస్ కమిషనర్ జట్టు, డిసిపి అధికారుల జట్ల మధ్య నిర్వహించిన టంగ్ ఆఫ్ వార్ పోటీ నిర్వహించగా సిపి 2 1తో విజయం సాధించింది. అనంతరం ఈ క్రీడల్లో విజయం సాధించిన పోలీస్ క్రీడాకారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం అభినందనలు తెలియజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిరంతరం విధినిర్వహణలో వుండే పోలీసులకు ఈ క్రీడలు ఉల్లాసాన్ని కలిగించాయని. ఈ క్రీడల్లో రాణించడం ద్వారా దేహదారుఢ్యంతో పాటు, ఆరోగ్య సమస్యలు దరిచేరవని. అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు ఇక్కడ ఏస్థాయిలో క్రీడల్లో తమ ప్రతిభ కనబరచారో అదే స్థాయిలో త్వరలో జరగబోవు రాష్ట్రస్థాయిలో పోలీస్ క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించాలని పోలీస్ కమిషనర్ క్రీడాకారుకు సూచించారు. ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్సలీమా, రాజమహేంద్ర నాయక్, రవీందర్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, ఏ.ఎస్పీ చేతన్తో పాటు ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలతో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# రేషన్కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

### -టెలీకాన్ఫరెన్స్లో అధికారులతో కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రేషన్కార్డుల జారీ నిరంతర ప్రక్రియఅని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్బాషా పేర్కొన్నారు. ఆదివారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్సింగ్లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆర్డీవోలు, ఎస్డీసీలు, జిల్లా, మండలస్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, తహసీల్దార్లతో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త ఆహారభద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన క్షేత్రస్థాయి సర్వేపరిశీలన ప్రక్రియ, గ్రామ/వార్డు సభల నిర్వహణపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించి, సంబంధిత అధికారులకు సూచనలు చేసి, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల26న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయడం కోసం నిర్వహిస్తోన్న క్షేత్రస్థాయి సర్వేపరిశీలనలో అలసత్వం వహించకుండా వేగవంతం చేసి, ఎట్టి పరిస్థితుల్లోనూ రేపటి లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్కార్డులు జారీచేయడం జరుగుతుందని, రేషన్కార్డుల జారీ, ఇందిరమ్మఇళ్లు నిరంతర ప్రక్రియ అని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని విస్తృతంగా ప్రచారాన్ని గావించి ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలిపారు. ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకొని, పరిశీలించడం జరుగుతుందని వివరించారు. అదే విధంగా గ్రామ సభలు/వార్డు సభల ద్వారా, ప్రజాపాలన సేవాకేంద్రాల ద్వారా, మీసేవాకేంద్రాల ద్వారా, ఎంపిడిఓ కార్యాలయంలో కూడా కొత్త రేషన్ కార్డులకు (లేదా) కొత్త సభ్యుల చేర్పుల కొరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని వెల్లడించారు. రైతు భరోసా పథకం కింద సాగుకు యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయాన్ని నిలువరించేలా స్థిరాస్తి వెంచర్లుగా మారిన భూములు, కొండలు, గుట్టలు, రాళ్లు, రప్పలు ఉన్న భూములు, వేడుకల మందిరాలు, కోళ్ళ ఫారాలు, పరిశ్రమలు, గనులు, ఇటుక బట్టీ భూములను ప్రత్యేక శ్రద్ధతో ఆచితూచి గుర్తించాలని, ఈ గుర్తింపు సర్వేతీరులో ఎంతమాత్రం అజాగ్రత్త ప్రదర్శించకుండా సమర్థవంతంగా పనిచేయాలని, ఒకవేళ అలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా కనీసం ఇరవై రోజుల పాటు కూలి పని చేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తిస్తుందని, ప్రతి కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామ/వార్డు సభల నిర్వహణకు బ్యానర్ లను సక్రమంగా ఏర్పాటు చేయాలని, అందుకు అనుగుణంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలకు కనీస మౌలిక వసతులను కల్పించాలని, గ్రామ సభలకు హాజరయ్యే అధికారుల, ప్రజల సంతకాలను తీసుకోవాలని, లబ్ధిదారుల ముసాయిదా జాబితాను పారదర్శకంగా రూపొందించాలని, అందుకు తగ్గట్లుగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, ముందస్తుగా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ గూగుల్ మీట్ సమీక్షలో జనగామ ఆర్డీవో గోపీరామ్, ఘనపూర్ (స్టేషన్) వెంకన్న, యూనిట్ 1, 2ల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, డీఆర్డీఓ వసంత, డీపీఓ స్వరూప, డీసీఎస్ఓ సరస్వతి, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఏఓ రామారావు నాయక్, హౌసింగ్ ఈఈ మత్రునాయక్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపీఓలు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.





## ఆరోగ్యశ్రీ నిధులను వెంటనే విడుదల చేయాలి

### : తెలంగాణ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేరుకుపోయిన ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, తెలంగాణ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ ఐఎంఎ హాల్ లో విలేకరుల సమావేశాన్ని వైద్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి క్లెయిమ్‌లు రానందున అన్ని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు ఈనెల 10వ తేదీ నుండి నుండి ఆరోగ్యశ్రీ రోగులకు చికిత్సను నిలిపివేసాయి అని తెలిపారు. సేవలను నిలిపివేయడానికి కారణాలు తెలుపుతూ ఆసుపత్రులు వారి కన్సల్టేషన్ మొత్తాలను మరియు



జీతాలను చెల్లించలేనందున కన్సల్టెంట్‌లు పని చేయడానికి ఇష్టపడరు అని, గత ఆరు నెలలుగా ఆసుపత్రులు తమ మొత్తాన్ని చెల్లించలేక పోయినందున సరఫరాదారులు తమ సరఫరాలను నిలిపివేశారు అని, ఈ ప్రాతినిధ్యంలో మా ప్రతిపాదనలను ఆరోగ్య మంత్రికి, ఆరోగ్యశ్రీ సీఈవోకు కూడా ఫిర్యాదు చేశాం అని వైద్యులు తెలిపారు. మా నాలుగు ప్రధానమైన డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేశామని వైద్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నెట్వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాకేష్, డాక్టర్ విజయచందర్ రెడ్డి, డాక్టర్ నాగార్జున రెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ సుదీర్ కుమార్,డాక్టర్ సమర్థ రెడ్డి, డాక్టర్ మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు పథకాలు అందేలా చూడాలి

### కాంగ్రేస్ కార్యకర్తలకు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పర్నెం మల్లారెడ్డి విజ్ఞప్తి

నడికూడ,జనవరి 19,ప్రభాతవార్త:

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చూడాలని సీనియర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నడికూడ మండల కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో తెల్ల రేషన్ కార్డు కావాలని ప్రజాపాలన దరఖాస్తులో కోరిన వారి లిస్టుతో అధికారులు గ్రామాల్లో ప్రతీ ఇంటికి వస్తారు. కాబట్టి కాంగ్రేస్ పార్టీ గ్రామ కమిటి సభ్యులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు అధికారులకు సహకరించాలన్నారు. లిస్టులో పేరు లేకుంటే గ్రామ సభలో అధికారులకు తెల్ల రేషన్ కార్డు కావాలని దరఖాస్తు చేసుకోవాలన్నారు.



గ్రామంలో అర్హులందరికి తెల్లరేషన్ కార్డు,ఇందిరా ఆత్మీయ భరోసా పథకం అందే విదంగా ఇందిరమ్మ కమిటి సభ్యులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సహకరించాలని కోరారు. కాంగ్రేస్ ప్రజా పాలనలో జనవరి 26 నుంచి మరో నాలుగు కొత్త పథకాలు... అర్హులందరికి తెల్లరేషన్కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు, రైతు భరోసా పథకం, ఇందిరా ఆత్మీయ భరోసా పథకాలు అమలు కానున్నాయని కాంగ్రేస్ కార్యకర్తలు ముందుండి అర్హులందరికి అందేలా చూడాలని సీనియర్ నాయకులు మల్లారెడ్డి కాంగ్రేస్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు

## నేడు సోమవారం జరిగే ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

జనవరి 19, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :

జనవరి 20వ తేదీ (సోమవారం) వరంగల్ కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడోక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు సర్వే ప్రక్రియలో, ఈ నెల 21వ తేది నుండి జరుగనున్న గ్రామసభలు నిర్వహణ విధులలో జిల్లా, మండల స్థాయి అధికారులు నిమగ్నమై ఉన్నందున తాత్కాలికంగా రద్దు చేసినట్లు , ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని, కలెక్టర్ ఒక ప్రకటన లో తెలిపారు.

## ప్రభ్నుత్వ అందించే సంక్షేమ పథకాలు పారదర్శకంగా జరగాలి...

### బిజెపి మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్.

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండల కేంద్రంలో బీజేపీ మండల అద్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అన్నారు ఈ సంధర్బంగా మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాలైన సంక్షేమ పథకాలను పారదర్శకంగా జరగాలని ఈ సందర్భంగా అన్నారు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాకుండా అన్ని రకాల బడుగు బలహీనవర్గాలకు అందించే ప్రక్రియను మొదలు చేయాలని మండల అధికారులు గ్రామ అధికారులకు స్పెషలాఫీసర్లకు వాటిని పరిశీలించి పారదర్శకంగా ఏర్పాటు చేసి కూడు గుడ్డ నివాసం లేనివారికి పక్క పారదర్శకంగా ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మీడియాతో వివరించారు.

## జి డబ్ల్యూ సి సిబ్బంది క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జీ డబ్ల్యూ ఏం సి సిబ్బందికి బల్దియా పరిధి 2వ డివిజన్ రెడ్డి పురంలో కొనసాగుతున్న క్రికెట్ మ్యాచ్ లను ఆదివారం నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే నాగరాజు క్రికెట్ పోటీలను ప్రారంభించారు.క్రికెట్ పోటీలకు ముందుగా ఇరుజట్ల క్రీడాకారులను ఎమ్మెల్యే పరిచయం



చేసుకున్నారు. క్రికెట్ మ్యాచ్ ప్రారంభించిన అనంతరం కాసేపు ఎమ్మెల్యే నాగరాజు క్రికెట్ ఆడారు. కొనసాగుతున్న మ్యాచ్ లో క్రీడాకారులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మానుకోట సభకు వెళ్ళిన శాయంపేట ఉద్యమకారులు.

శాయంపేట,జనవరి 19, ప్రభాతవార్త:

ఉద్యమకారుల హక్కుల సాధనకై మానుకోట లో జరిగే సభకు శాయంపేట మండల ఉద్యమకారులు 50 మంది ఆదివారం తరలి వెళ్లారు.



ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కో కన్వీనర్ పొడిశెట్టి గణేష్ మండల అధ్యక్షులు ఇమ్మడిశెట్టి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకి ఇచ్చిన హామీలని నెరవేర్చే దాక, ఉద్యమకారుల హక్కుల సాధనకై పోరాటం సాగుతుందని వెల్లడించారు.ఈ సభకి తరలివెళ్లిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల గౌరవ అధ్యక్షులు ఏఎంసీ మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ బలిజె నర్సింహారాములు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాస్ రెడ్డి, గంట శ్యాంసుందర్ రెడ్డి, (టీయూఎఫ్) జిల్లా యూత్ అధ్యక్షుడు కొమ్ముల శివ, జిల్లా ఉపాధ్యక్షుడు గిద్దమారి సురేష్, పల్లబోయిన సారయ్య, మాజీ ఎంపిటిసి మేకల శ్రీనివాస్, రామన్న, నరహరిశెట్టి రామకృష్ణ, మామునూరి రాజయ్య, దుంపల మహేందర్ రెడ్డి, అ డప ప్రభాకర్, రంగు మహేందర్, జోగిరెడ్డి, ఎండి రఫీ, వనం దేవరాజు, ముంజాల నాగరాజ్, కానుగుల నాగరాజు, మారపల్లి సదానందం, కొడపాక బాబు తుమ్మ ప్రభాకర్, నమిత బాజీ అశోక్, రఫీ, శంకర్ రెడ్డి,బాసని నవీన్, బాసాని సాంబమూర్తి ఎండి మాధర్, విజయరావు వున్నారు.




## అటు నక్సలైట్లతో..ఇటు మత చాందసవాద తీవ్రవాదులతోఅలుపెరుగని పోరాట యోధుడు

### ఈ మేఘనాథుడుసిద్ధాంతమే తన ఊపిరిగా.. యువతకు ప్రేరణగా ఈ కమలం సైనికుడు

(పరకాల ప్రభాత వార్త)

బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షుని రేసులో ముందం జ నమ్ముకున్న సిద్ధాంతమే తన ఊపిరిగా..యువతకు ప్రేరణగా ఈ కమలం సైనికుడు..ధర్మం కోసం అటు నక్సలైట్లతో..ఇటు మత చాందసవాద తీవ్రవాదులతో మరోవైపు అంతర్గత శత్రువులతో మొదటి నుంచి అలుపెంగకుండా ఇప్పటివరకు నిరంతరం పోరాటం చేస్తున్న ఈ మేఘనాథుడు..శత్రువులు ఎన్ని రకాలుగా ఇబ్బందులు పెట్టినప్పటికీ సిద్ధాంతమే తన ఊపిరిగా..ప్రాణాలను పణంగా పెట్టి..ధర్మం కోసం నిలబడే కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తూ..వారికి స్ఫూర్తిని అందిస్తూ..భారతీయ జనతా పార్టీని హన్మకొండ జిల్లాలో విస్తరింప చేయడంలో నిరంతరం పాటుపడే శ్రామికుడు ఈ దేవునూరి మేఘనాథుడు. దేవునూరి మేఘనాథ్ బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఉన్న సమయంలో అధికార పార్టీ పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని తన రాజకీయ చతురతతో ఒంటరిగా పోరాడి గెలిచి..రాష్ట్ర చరిత్రలోనే అధికార పార్టీ పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిన ఏకైక మున్సిపాలిటీ పరకాలగా చరిత్ర సృష్టించిన వ్యక్తిగా పేరు ప్రఖ్యాతులు గడించాడు. పరకాల, హన్మకొండ నియోజకవర్గాలలో విస్తృత పరిచయాలతో బలమైన నేతగా గుర్తింపు పొందాడు. ప్రస్తుతం ఆయన బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షుని రేసులో ముందంజలో ఉన్నట్లు సమాచారం. దేవునూరి మేఘనాథ్ సేవలను, ఆయన పార్టీ కోసం కష్టపడ్డ తీరును గమనించి బిజెపి అధిష్టానం ఆయనకు బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగిస్తే..రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ హన్మకొండ, పరకాల నియోజకవర్గాలలో కాషాయ జెండా ఎగురవేయడం ఖాయమని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు.



## ముగిసిన పోలీస్ కమిషనరేట్ స్పోర్ట్స్ గేమ్స్ మీట్

### సిటి ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం ఓవరాల్ ఛాంఫియన్

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త

వరంగల్ పోలీస్ కమిషనరేట్ వార్షిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025లో సిటి ఆర్మ్డ్ రిజర్వ విభాగం 125 పతకాలను గెలుచుకోని ఒవరాల్ చాంఫియన్ షిప్ సాధించగా, ఈస్ట్‌జోన్ 51, సెంట్రల్ జోన్ 50, వెస్ట్‌జోన్ 19, ఇతర విభాగాల జట్టు 21 పతకాలను గెలుచుకున్నారు. ఈ నెల 17వ తేది తారీకు నుండి మూడురోజుల పాటు హనుమకొండ జవహర్‌లాల్ నేహ్రూ స్టేడియంలో నిర్వహిస్తున్న వరంగల్ కమినరేట్ పోలీసుల క్రీడలు ఆదివారం విజయవంతంగా ముగిసాయి. ఈ క్రీడల ముగింపు ర్కోజెన ఆదివారం నిర్వహించిన ముగింపు వేడుకలకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ముఖ్య అతిధిగా హజరైనారు. ఈ సందర్బంగా వరంగల్ పోలీస్ కమిషనర్ జట్టు, డిసిపి అధికారుల జట్ల మధ్య నిర్వహించిన టంగ్ ఆఫ్ వార్ పోటీ నిర్వహించగా సిపి 2 1తో విజయం సాధించింది. అనంతరం ఈ క్రీడల్లో విజయం సాధించిన పోలీస్ క్రీడాకారులకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం అభినందనలు తెలియజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిరంతరం విధినిర్వహణలో వుండే పోలీసులకు ఈ క్రీడలు ఉల్లాసాన్ని కలిగించాయని. ఈ క్రీడల్లో రాణించడం ద్వారా దేహదారుడ్యంతో పాటు, ఆరోగ్య సమస్యలు దరిచేరవని. అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులు ఇక్కడ ఏస్థాయిలో క్రీడల్లో తమ ప్రతిభ కనబరచారో అదే స్థాయిలో త్వరలో జరగబోవు రాష్ట్రస్థాయిలో పోలీస్ క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలను సాధించాలని పోలీస్ కమిషనర్ క్రీడాకారుకు సూచించారు.

ఈ కార్యక్రమములో డిసిపిలు షేక్‌సలీమా, రాజమహేంద్ర నాయక్, రవీందర్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్, ఏ.ఎస్పీ చేతన్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు,ఎస్.ఐలు, ఆర్.ఎస్.ఐలతో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### - రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
### - గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చు
### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

*జనగామ టౌన్, జనవరి 19 (ప్రభాతవార్త) :*

అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులను అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్‌కార్డు జారీకి సంబంధించి అర్హత కలిగిన ప్రతీ వ్యక్తికి కార్డులు అందజేస్తామన్నారు. గ్రామసభల్లో, వార్డుల్లో, ప్రజాపాలన సేవాకేంద్రాల్లో సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి, అర్హులకు రేషన్‌కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. ప్రజాపాలన ఫారములతో పాటు ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయినవారు కొత్తకార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును కూడా పరిశీలిస్తామన్నారు. గతంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను కూడా పరిశీలిస్తామన్నారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పించకపోయినా గ్రామాలు, వార్డుల్లోకి వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. ఇళ్లకోసం దరఖాస్తు చేసుకొని ప్రజాపాలన ఆన్లైన్‌లో రానివారు కూడా గ్రామ సభల్లో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో ఇళ్లకోసం దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మఇల్లు, కొత్త ఆహార భద్రత కార్డులకు అర్హులు అయిన లబ్ధిదారులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దన్నారు.



## సమగ్ర పరిశీలనతోనే లబ్ధిదారుల ఎంపిక

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*లింగాలఘణపురం, జనవరి 19 (ప్రభాతవార్త) :*

లింగాలఘనపురం మండలంలోని వడ్డిచర్ల గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తోన్న రేషన్‌కార్డుల సర్వేతీరును జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సర్వేబృందాల పనితీరును పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇంటింటి కుటుంబ సభ్యుల వివరాలను సరైనవిధంగా సేకరించి, ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. ఎటువంటి పొరపాట్లు జరగకుండా నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఈసర్వే ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. సమగ్ర పరిశీలనతోనే లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ఈనెల 26న రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టి, అర్హులకు ప్రయోజనం చేకూర్చనుందని తెలిపారు. అనంతరం అదే మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకంలో భాగంగా లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీకోసం జరుగుతోన్న ఉపాధిహామీ కూలీ కుటుంబాల ఆధార్, బ్యాంకుఖాతా లింకేజ్ ఆన్లైన్ నమోదు ప్రక్రియను తనిఖీ చేశారు. ఈనేపథ్యంలో ఆన్లైన్ నమోదులో తప్పులకు తావివ్వకుండా సక్రమంగా నిర్వహించాలని, ఎలాంటి అలసత్వం తగదని, ఈ ప్రక్రియలో వేగంపెంచి, నిబద్ధతతో పనితీరును మెరుగుపరచాలని, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ రవీందర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయి సర్వే పరిశీలనను పూర్తిచేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

*స్టేషన్‌ఘన్‌పూర్, జనవరి 19 (ప్రభాతవార్త) :*

ఈనెల 20వ తేదీ (సోమవారం) లోగా క్షేత్రస్థాయి సర్వే పరిశీలనను పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లాలోని చిల్పూర్ మండలంలోని చిన్నపెండ్యాల, ఘనపూర్‌స్టేషన్ నియోజకవర్గంలోని శివునిపల్లి, జాఫర్గడ్‌మండలంలోని ఉప్పుగల్ గ్రామపంచాయతీల పరిధిలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త ఆహారభద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లపథకాల ద్వారా అర్హులకు లబ్ధిచేకూర్చే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో చేపట్టిన సర్వేప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేబృందాలు వివిధ సంక్షేమ పథకాల అమలుకొరకు లబ్ధిదారులను గుర్తించేందుకు అవలంబిస్తున్న ప్రభుత్వ విధివిధానాలను, సేకరిస్తున్న సమాచారాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించారు. అలాగే గ్రామపంచాయతీల శివార్లలో గల ఆయా సర్వేనంబర్లలోని రైతులకు సంబంధించిన పట్టాభూములు, అసైన్డ్ స్థలాల వివరాల గురించి అధికారులను ఆరాతీశారు. ఈసర్వే ప్రక్రియలో సేకరించిన కుటుంబాల వివరాలను ఫార్మ్‌లలో స్పష్టంగా నమోదుచేయాలని సూచించారు. ఈపరిశీలనను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోపు అర్హులఎంపిక సర్వే పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్‌వెంట మండల ప్రత్యేకఅధికారి మాధవీలత, ఎంపిడిఓ శంకర్‌నాయక్, తహసీల్దార్ సరస్వతి ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికి సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ

*బచ్చన్నపేట, జనవరి 19 (ప్రభాతవార్త) :*

అర్హులందరికి సంక్షేమపథకాల అందుతాయని, పథకాల అమలు నిరంతర ప్రక్రియఅని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండలంలో నాలుగవ రోజు కొనసాగుతోన్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలపై ఆరాతీసి, సందేహాలను నివృత్తి చేసి భరోసా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో అభ్యంతరాలను, ప్రజాపాలన సేవాకేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు (లేదా) కొత్త సభ్యుల చేర్పులకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే వంద శాతం పూర్తయిందని. గ్రామ సభలను నిర్వహించి లబ్ధిదారుల ముసాయిదా జాబితాను ప్రదర్శిస్తామని తెలిపారు. అందులో ఏమైనా అభ్యంతరాలు వస్తే ఖచ్చితంగా స్వీకరిస్తామన్నారు. ఈనెల 21నుంచి 24వరకు నిర్వహించే గ్రామ సభల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా కింద సాగుకు అనువుగాలేని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్, ఎమ్మార్వో ప్రకాష్ రావు, ఎంపీడీఓ మల్లికార్జున్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## మృతురాలు కుటుంబానికి మాజీఎమ్మెల్యే రాజయ్య పరామర్శ

*రఘునాథపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త) :*

రఘునాథ్‌పల్లి మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన గ్రామరైతు కోఆర్డినేటర్ కంసాని సతిరెడ్డి తల్లి కాంసాని వజ్రమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా వారి మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, గ్రామ అధ్యక్షులు తోటకూర సదానందం, ముప్పిడి యాదగిరి, ముసిపట్ల నరేందర్, బండి కుమార్, ఒడలస్వామి, సంపతి వెంకటరెడ్డి, ధోనికేల గట్టయ్య, మధుసూదన్ రెడ్డి, కొన్నె మనోజ్ బాబు, కొమురెల్లి, ఎల్లయ్య, శంకర్‌రెడ్డి, కీర్తి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థికసాయం అందించిన కోడూరు శివకుమార్‌గౌడ్

*బచ్చన్నపేట, జనవరి 19 (ప్రభాతవార్త) :*

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన గోనెగాళ్ళ మాతమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి ఆదివారం డిశ్చార్జి అయి ఇంటికి వచ్చిన ఆమెను కోడూరు శివకుమార్ పరామర్శించి వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి వైద్యఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. రెక్కాడితే గానీ డొక్కాడని కడు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించినందుకు గాను మాతమ్మ కుటుంబ సభ్యులు శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ వడ్ల నరసింహాచారి, చెవిటి సోమయ్య, చెవిటి శ్రీకాంత్, పారుపల్లి రాములు పాల్గొన్నారు.



## బీసీలు ఎన్నికల్లో ఐక్యంగా పోరాటం చేయాలి

*రఘునాథపల్లి, జనవరి 19 (ప్రభాతవార్త) :*

బీసీలఐక్యతను చాటి చెప్పడానికి బీసీలంతా ఒక్కతాటిపై ఉండి ఎన్నికల్లో పోరాటం చేయాలని అంబేద్కర్ ఆజాద్ సంఘం అధ్యక్షుడు పర్వత సతీష్‌కుమార్ అన్నారు. మూడున్నర శతాబ్దాల క్రితమే బహుజన రాజ్యస్థాపన కోసం ఉద్యమించిన పోరాట వీరుడు సర్దార్‌సర్వాయి పాపన్న పురుడుపోసుకున్న జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామం నుండి బీసీ ఆజాద్ సైకిల్‌యాత్రను ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీసీ మహాసభ ప్రచార కార్యదర్శి కొంగర నరహరి, కుంటి విజయ్‌కుమార్, రాంనర్సయ్య, వెంకటస్వామి, మల్లయ్య, వెంకటేశ్వర్లు, కనకరాజు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టలేరు

*నర్సంపేట, జనవరి 19, ప్రభాతవార్త*

అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టలేరని పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తూ చదును చేయడం జరిగింది. ఇట్టి విషయం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి రాగా వారి సూచనల మేరకు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, ఓబీసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు ప్రబుత్వ డిగ్రీ కాలేజి ఆవరణంలో ఆదివారం సందర్శించారు. నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజి ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పెండెం రామానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రబుత్వం చేయని అరాచకం లేదు. ముఖ్యంగా నర్సంపేట నియోజకవర్గం, పట్టణంలో భూ దందాలు రియల్ ఎస్టేట్ పేరుతో ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తుల భూములను ఆక్రమించుకున్న చరిత్ర బీఆర్ఎస్ నాయకులది అన్నారు. పట్టణంలోని పాకాల రోడ్డు, మల్లంపల్లి రోడ్డు అదేవిధంగా నెక్కొండ రోడ్డుకు గల అసైన్డ్ భూములను ఆక్రమించుకున్న బీఆర్ఎస్ నాయకుల్లారా ఖబర్దార్ గత పది సంవత్సరాల క్రితం మీ ఆర్థిక పరిస్థితులు ఏమిటి ప్రస్తుతం మీ ఆర్థిక పరిస్థితులు ఏమిటి అనేది నర్సంపేట ప్రజలు గమనిస్తున్నారు. అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. నర్సంపేట రాజకీయ చరిత్రను పరిశీలిస్తే పెద్దలు, కీర్తిశేషులు పెండెం కట్టయ్య కాంగ్రెస్ పార్టీకి 60 సంవత్సరాల పేద ప్రజల అభివృద్ధి తన ఊపిరిగా రాజకీయం చేసిన చరిత్ర మా కుటుంబానిదని అన్నారు. సొంత ఆస్తులు అమ్ముకొని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకున్న చరిత్ర మా తాతయ్య పెండెం కట్టయ్యదని స్థాయికి మించి విమర్శలు చేస్తే భవిష్యత్తులో తగిన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. నర్సంపేట నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములను కాపాడుతూ పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ నాయకుల లక్ష్యమని అదే గత ప్రభుత్వ బ ఈఆర్ఎస్ నాయకులు పేద ప్రజల  భూములను ప్రభుత్వ భూములను ఆక్రమించి కోట్ల రూపాయలు గడించిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబందించిన భూమిని ఎట్టి పరిస్థితులలో అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.  ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోద-సాంబయ్య, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పంబీ వంశీకృష్ణ, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు, బిట్ల మనోహర్, జన్ను మురళి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబీ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాల స్థలం కబ్జా చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

*నర్సంపేట, జనవరి 19, ప్రభాతవార్త*

డిగ్రీ కళాశాల స్థలం కబ్జా చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని నర్సంపేట సొసైటి మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్ అన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటణ ద్వారా మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి  మన నర్సంపేట డిగ్రీ కళాశాల అటానమస్ కళాశాలగా తీర్చిదిద్ది కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న తరుణంలో కొంత మంది కబ్జాదారులకు కళాశాల స్థలంపై సంక్రాంతి సెలవుల సమయంలో చదువు చేయడం వెనుక ఎవరి హస్తం ఉందో ఆర్డీవో పోలీసు విచారణ చేపట్టి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## దప్పుల ప్రజా ప్రదర్శనను విజయవంతం చేయాలి

*చెన్నారావుపేట, జనవరి 19, ప్రభాతవార్త*

ఈ నెల 20న వరంగల్ పట్టణంలో చేపట్టిన డప్పుల ప్రజా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర రవీందర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో డప్పు కళాకారుల డివిజన్ అధ్యక్షుడు అబ్బదాసి యాకయ్య ఆధ్వర్యంలో డప్పు కళాకారుల ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకై మాదిగలంతా ఏకం కావాలన్నారు. ఇందుకోసం వరంగల్, హన్మకొండ, జిల్లాల ఆధ్వర్యంలో వెయ్యి స్థంబాల గుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ప్రదర్శన ఉంటుందన్నారు. ఇందులో ఎంఆర్‌పిఎస్ యువకులు, డప్పు కళాకారులు, అభిమానులు, అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుల పెద్దలు చిలపాక పెద్ద యాకయ్య, బాబు, బొమ్మెర కొమ్మాలు, నమిండ్ల అనిల్, రాజు, ఎంఆర్‌పిఎస్ మండల ఉపాధ్యక్షుడు జన్ను రవి, గ్రామ అధ్యక్షులు బరుపట్ల వీరేషం, ప్రధాన కార్యదర్శి చిలపాక ప్రవీన్, మధూకర్, జైబీమ్ అధ్యక్షులు సుమన్, పవన్, సతీష్, పాల్గొన్నారు.



## నర్సంపేట డిపోలో డయల్ యువర్ డీఎం

*నర్సంపేట, జనవరి 19, ప్రభాతవార్త*



నర్సంపేట డిపో పరిధిలో గల అన్ని గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కొరకు సలహాలు సూచనలు చేయుటకు సోమవారం సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు సమయం కేటాయించడం జరిగిందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 9959226052, 7382926166 నెంబర్లకు ఫోన్ చేయాలని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి కోరారు.

## శ్రమశక్తి సంఘం వార్షిక మహాసభ

*చెన్నారావుపేట, జనవరి 19, ప్రభాతవార్త*

మండలంలోని అమీనాబాద్ గ్రామంలో సూర్యోదయ శ్రమశక్తి సంఘం వార్షిఖ మహాసభ ఆదివారం చేపట్టారు. 16వ వార్షిక మహాసభలో పాల్గొన్న సంఘం అధ్యక్షులు జన్ను నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు డబ్బులను పొదుపు చేయడం అలవర్చుకోవాలన్నారు. నేటి పొదుపు రేపటి అవసరాలకు ఉపయోగపడుతుందన్నారు. రోజువారి ఖర్చులను తగ్గించుకోవడం ఎంతో మంచిదన్నారు. నాడు కొద్ది మందితో ఏర్పాటు చేసిన సంఘం క్రమేనా అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందన్నారు. రానున్న రోజుల్లో సంఘాన్ని మరింత పటిష్టం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రవికుమార్, సభ్యులు రామ్మోహన్, రాములు, స్వామి, సందీప్, బిక్షపతి, రమేష్, తిరుపతి, యాకయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.






నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

*దుగ్గొండి, జనవరి 19, ప్రభాతవార్త*

మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన మోర్తాల రాజేశ్వర్‌రావు అత్తమ్మ లాసాని రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఆదివారం



మృతురాలి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు రుణవిమోచన సంస్థ సంస్థ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా ఇదే గ్రామానికి చెందిన మోర్తాల నర్సింగరావుకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలు కావడంతో రైతు విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఎలా జరిగిందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో జెండ రాజేష్, సొడగాని నర్సింగరావు, మాజీ ఎంపిటిసి మోర్తాల రాజు, నాయకులు కుడిపాల రాజీరు, నల్లబెల్లి శోభన్, కిసాన్, రాజు, శుభాష్, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

*దుగ్గొండి, జనవరి 19, ప్రభాతవార్త*

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆత్మీయ భరోసా పథకాన్ని అర్హులైన రైతు కూలీలందరికి అమలు చేయాలన్నారు. కోతలు లేకుండా రైతు కూలీలందరికి 12వేల రూపాయలు ఇవ్వాలన్నారు. అర్హులైన నిరుపేదలందరికి ఇండ్లు మంజూరి చేసి ఆదుకోవాలన్నారు. కుల గణనకు సంబంధం లేకుండా అర్హులైన వారికి రేషన్ కార్డులు అందులా చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మెనిఫేస్టోలో పెట్టిన ప్రతి పథకం ప్రతి ఒక్కరికి అని ఉంది కాని అమలు జరిగేటప్పటికి పేద పదే దరఖాస్తుల పేరు మీద విసుగు వచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలకు ఇప్పటికే దరఖాస్తులే వచ్చేది మాత్రం ఏమి లేదన్నారు. ప్రజాపాలన దరఖాస్తు ఎందుకు పెట్టుకున్నారు. ఇవ్వాల ప్రజాపాలన దరఖాస్తుకు ఏమైనా విలువ ఉందా అన్నారు. అందరు పనులు బందుపెట్టి దరఖాస్తు పెట్టుకున్నారు. వాటికి దిక్కులేదు మళ్లీ దరఖాస్తులు అంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ సర్పంచ్ పొన్నం మొగిళి, నాయకులు రేవూరి సురేందర్‌రెడ్డి, పిండి కుమారస్వామి, సింగతి రాజన్న, గోవర్ధన్‌రెడ్డి, పూస రమేష్, మోర్తాల రాజు, కామిశెట్టి ప్రశాంత్, తొగరు వెంకటేశ్వర్లు, లాండ్యె రమేష్, అశోక్, విజేందర్, మోహన్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## విచారణ వేగవంతం చేయాలి

*చెన్నారావుపేట, జనవరి 19, ప్రభాతవార్త*

చెన్నారావుపేట సహకార సంఘంలో జరిగిన అవకతవకలపై విచారణ వేగవంతం చేయాలని సిపిఐ మండల బాధ్యులు పత్తి అనంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత జిల్లా రాష్ట్ర స్థాయి అధికారులు స్పందించారన్నారు. వెంటనే నోటీసులు సైతం జారీ చేశారన్నారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. సహకార చట్టం 51వ సెక్షన్ ద్వారా విచారణ జరిపించి జరిగిన అవినీతిపై చర్యలు తీసుకొని రికవరి చేయాలన్నారు.

# గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యం పై సింగరేణి ప్రత్యేక దృష్టి

**ఓసి త్రీ పరిసర గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**నగరంపల్లి లో నిర్వహించిన వైద్య శిబిరానికి అనూహ్య స్పందన**

**898 మందికి వైద్య పరీక్షలు**

*గణపురం జనవరి 19 ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్యం పై సింగరేణి ప్రత్యేక దృష్టి సాధించిందని ఓసి త్రీ పరిసర గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండలంలోని నగరంపల్లిలో ఓసి త్రీ పరిసర గ్రామాల ప్రజల కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని భూపాలపల్లి సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర



సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మొదట వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకర సమాజం కోసం సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంప్ ల నిర్వహణ అభినందనీయమని అన్నారు. కంపెనీలో పనిచేసే ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే కంపెనీ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. ఈరోజుల్లో పని ఒత్తిడి, కుటుంబ పరమైన బాధ్యతల్లో పడి చాలామంది అనారోగ్యాల పాలవుతున్నారని, వారి సౌకర్యార్థం ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ వైద్య శిబిరంలో 17 విభాగాల్లో 898 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్, ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య, కేటీకే ఓసి త్రీ పిఓ భిక్షమయ్య, ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర, పర్సనల్ మేనేజర్ మారుతి, డీజీఎం సివిల్ రవికుమార్, ఏజీఎం ఐ ఈ ఎస్ జ్యోతి, ఏ సి ఎం ఓ పద్మజ,



ఏజెంట్ వన్ గ్రూప్ వెంకటరమణ, మేనేజర్ లు భాను ప్రసాద్ శ్రీనివాస్ జాకీర్ హుస్సేన్ తో పాటు సంక్షేమ అధికారులు సాయి కృష్ణ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక నేతకు సన్మానం

*కోల్ బెల్ట్, జనవరి 19, ప్రభాతవార్త*



సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సికేంద్ర కమిటీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గా నియమితులైన సందర్భంగా భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బేతెల్లి మధుకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రత్నం సమ్మిరెడ్డిని సన్మానించడం జరిగింది. నా మీద నమ్మకం తో డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఇచ్చినందుకు యూనియన్ కి మరియు కాంగ్రెస్ పార్టీకి నా వంతు కృషి చేసి బలోపేతం చేస్తానని తెలియజేస్తూ భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు బొడ్డు అశోక్, చిప్పకుర్తి రమేష్ , షేక్ హుస్సేన్, సజ్జనపు స్వామి , తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

*గార్ల, జనవరి19 ప్రభాతవార్త:*

గత 27సంవత్సరాల క్రితం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి కలిసి చదువుకున్న 1997-98 విద్యాసంవత్సరం పూర్వవిద్యార్థులు ఒకే వేధికపై ఆపూర్వంగా ఆత్మీయంగా కలుసుకున్నారు ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 27సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్బంగా అపూర్వ ఆత్మీయసమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తొలుత విద్యనేర్పిన నాటి గురువులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, జ్యోతి, శారధ, రామన్న, వజ్రం నాగేశ్వరరావు, ఎడ్ల అప్పయ్య,లను వేధికపైకి పూలజల్లులతో మనసార ఆత్మీయంగా స్వాగతం పలికి అనంతరం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి పాదాభివందనం చేసి తీపిగుర్తుగా మెమొంటోలు అందించి గౌరవించారు. పూర్వవిద్యార్థులు చిన్ననాటి చదివిన చదువులు, మనం ఏస్థాయిలో ఉన్నా తెలిసి తెలియని చిన్ననాటి బంగారు దశ తిరిగి రాదని, తీపిగుర్తులను ప్రస్తుతం ఉన్న స్థాయిని మరిచి విద్యార్థి దశను గుర్తు చేసుకుంటు ప్రతిఒక్కరు తీపిజ్ఞాపకాలను నెమరవేసుకొని సహపంక్తి భోజనం చేశారు. పూర్వవిద్యార్థులు కట్టారమేష్, వదూద్, కొండల్‌రెడ్డి, వెంకటప్రసాద్, హేమావతి, అరుణ కుమారి, శ్రీను, తదితరులున్నారు.

## అర్చక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

*భూపాలపల్లి టౌన్, జనవరి 19, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాల పల్లి జిల్లా దూప దీప నైవేద్య అర్చక సంఘం 2025 నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ధూపదీప నైవేద్య అర్చకులకు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి కలెక్టర్ తో మాట్లాడి భవనం నిర్మిస్తానని, ధూపా దీప నైవేద్యకులకు ప్రభుత్వం ప్రతినెల ఇచ్చే గౌరవ వేతనమునుసకాలంలో వచ్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇండ్లు లేని నిరుపేద ధూప దీప అర్చకులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని తెలిపారు. ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యలకై ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగ దక్షిణామూర్తి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం కార్యదర్శి కర్నే సాంబయ్య, జయ శంకర్ జిల్లాఅధ్యక్షులు సిరసనగండ్ల వెంకట రమణాచార్యులు,రాష్ట్ర ప్రచార కార్యదర్శి నంది విజయ్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రపాలా మహాదేవ్, జిల్లా కోశాధికారి సాంబశివుడు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధూప దీప నైవేద్య అర్చకులు పాల్గొన్నారు.

## వివేకనంద పరపతి సంఘం నూతన కమిటీ ఎన్నిక

*పర్వతగిరి, జనవరి 19, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని వివేకనంద పరపతి సంఘం 12వ వార్షికోత్సవ సమావేశం పర్వతగిరి మండల వ్యవసాయ మార్కెట్ పరిధిలో నిర్వహించగా ఈ వార్షికోత్సవం సందర్భంగా 12 సంవత్సరాలు పూర్తి చేసిన వార్షిక నివేదికలో భాగంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా ముక్కెర సుధాకర్, ఉపాధ్యక్షులుగా బైరి అశోక్, ప్రధాన కార్యదర్శిగా జంగప్రసాద్, సహాయ కార్యదర్శిగా వన్నాల రాజశేఖర్, కోశాధికారిగా కూస ప్రవీణ్, ఆర్గనైజర్‌గా పుల్లూరి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ముక్కెర సుధాకర్ మాట్లాడుతూ మన పరపతి సంఘం ఉన్నతికి సభ్యుల అవసరానికి పాటుపడతానని మన సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని ఈ సందర్భంగా తెలిపారు. మన యొక్క వార్షిక నికర ఆధాయం 24 లక్షలు దాటిన సందర్భంగా కమిటిని అభినందించారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు ఎర్రబెల్లి హరికుమార్, కమిటీ వ్యవస్థాపకులు జంగ వీరమల్లు, మధ్యబోయిన సంతోష్, నీరటి ఉపేందర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త

## అభివృద్ధిని ఓ ర్వలేకనే అసత్యపు ఆరోపణలు

*చిట్యాల, జనవరి 19 ప్రభాతవార్త :*

ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి, అమలు చేస్తుందని అభివృద్ధిని ఓర్వలేక బి ఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందారోపణలు చేస్తున్నారని మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి దుయ్యబట్టారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో అనేక ప్రజా సంక్షేమ పథకాలను రూపొందించి అమలుపరుస్తుందని చెప్పారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు ప్రజాధనా న్ని అక్రమంగా దూసుకుని రాష్ట్రాన్ని లూటీ చేశారని ఆరోపించారు. అసత్యపు ఆరోపణలు మాని, అభివృద్ధికి సహకరించాలని తిరుపతి కోరారు.

## ఐఎన్‌టియుసి మైనింగ్ స్టాఫ్ ఇన్చార్జిగా చక్రపాణి

*కోల్ బెల్ట్, జనవరి 19, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి అనుబంద మైనింగ్ స్టాప్ ఇన్చార్జిగా కేటీకే 1 కు చెందిన గడిపే చక్రపాణి నీ నియమించినట్లు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి ప్రకటించారు. ఆదివారం సాయంత్రం బ్రాంచ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన నియామకపు ఉత్తర్వులను అందజేశారు .భూపాల్ పల్లి ఏరియాలో సీనియర్ హెడ్ ఓవర్ మెన్ గా కొనసాగుతున్న గడిపే చక్రపానికి ఐఎన్టీయూసీ సముచిత స్థానం కల్పించింది .ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ కార్యదర్శి రాజేందర్, బ్రాంచ్ కార్యదర్శి బొడ్డు అశోక్ ,షేక్ హుస్సేన్, చిప్పకుర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేభూపాలపల్లి ఏరియా నూతన బ్రాంచ్ కమిటీ నియామకం

*కోల్ బెల్ట్, జనవరి 19, ప్రభాతవార్త*



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ఆదేశానుసారం భూపాలపల్లి ఏరియా టీబీజీకేస్ కార్యాలయంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో 50 మంది తొ కూడిన నూతన బ్రాంచ్ కమిటీని ప్రకటించారు. వారితో పాటు కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు సదానందం కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరకొండ మధు బ్రాంచ్ కార్యదర్శులు భాషణపెల్లి కుమార్, జి రాంచందర్ , వెంకట్రాజ్యం, బి నరేందర్ అలాగే మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ గా చీకటి వంశి నీ నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కమిటీ నాయకులు వివిధ గనుల ఫిట్ సెక్రటరీలు నరేష్ నేత, రాజేందర్ , బద్దెల వంశీ , నాయకులు రవితేజ, టీ తిరుపతి, బి కిషన్ నాయక్ , రమణారెడ్డి, కన్నా త్రివేది, వనం అనిల్ లింగాల ప్రవీణ్ హాజరైనట్లు ఏరియా అధికార ప్రతినిధి సుంకరి గోవర్ధన్ తెలిపారు.

## పట్టణంలో ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ

*భూపాలపల్లి టౌన్, జనవరి 19, ప్రభాతవార్త*



24వ వార్డ్ లో ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల అప్లికేషన్ వార్డు కౌన్సిలర్ శీరుప అనిల్ స్వీకరించారు. ఈ యొక్క కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ ఇర్ఫాన్ ,యూత్ నాయకులు ఉప్పుగల కిషోర్ రెడ్డి, సీనియర్ నాయకులు కెవి అశోక్ గౌడ్, మొహమ్మద్ సాబీర్ ఖాన్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కనీస మద్దత ధర చట్టాన్ని అమలు చేయాలి

**-ఏఐకెఎంఎస్ జాతీయ అధ్యక్షులు వెంకట్రామయ్య**

మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి19,(ప్రభాతవార్త): కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేసి దేశ రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకెఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన ఏఐకెఎంఎస్ విలీన సభలో భాగంగా కోర్టు నుండి ఎర్రజెండాలు చేతబూని తహశీల్దారు కార్యాలయం నుండి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏఐకెఎంఎస్ జెండాను రాష్ట్ర అధ్యక్షుడు వి.కోటేశ్వరరావు ఆవిష్కరించారు. వి.కోటేశ్వరరావు, భిక్షపతిల అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకొని అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర లేక కనీసం పెట్టుబడులు రాక రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడిందన్నారు.




కనీస మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని దేశ రైతాంగం సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో పోరాడుతుంటే తీవ్రమైన నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. మరోవైపు అధికారంలోకి రాకముందే రైతును రాజు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా హామీలను తుంగలో తొక్కారన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం వ్యవసాయ రంగం చట్టాలను చేయాలని, 14నెలలు ఢిల్లీలో దిగ్బంద రైతు ఉద్యమ విరామ సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులు, పేదలు సాగుచేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, రైతు భరోసా, సంపూర్ణ రుణమాఫి చేయాలని, కొత్త జాతీయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే ఉద్యమాన్ని ఐక్యంగానే సాధించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మండల వెంకన్న, గౌని ఐలయ్య, వెంకటరామిరెడ్డి, సత్యం, రాజు, సత్యనారాయణ, డేవిడ్‌కుమార్, లాల్‌కుమార్, భూమన్న, నందగిరి వెంకటేశ్వర్లు, పాపన్న, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఐక్యంగా పోరాడాలి

మహబూబాబాద్ టౌన్,జనవరి19,(ప్రభాతవార్త): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, శ్రామిక వర్గ వ్యతిరేక విధానాలపై కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడాలని సిఐటియు, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు కుంట ఉపేందర్, శెట్టి వెంకన్న, అలువాల వీరయ్యలు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 1982జనవరి 19న మొట్టమొదటి సమ్మె జరిగిందని, ఈ సందర్భంగా తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లో నిర్వహించిన ప్రదర్శనలో పోలీసుల లాఠిచార్జితో పాటు జరిపిన కాల్పుల్లో 10మంది నేతలు ప్రాణాలు కోల్పోయారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి శ్రమదోపిడికి పాల్పడుతుందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర చెల్లించకుండా రైతులను మోసం చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వం మతోన్మాద శక్తులకు, బడా కార్పోరేట్ సంస్థల యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవరిస్తుందని విమర్శించారు. శ్రామిక వర్గ వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగన్న, మల్లయ్య, జయరాజు, శ్రీనివాస్, పాపారావు, సుధాకర్, యాకుబ్‌రెడ్డి, రమేష్, పెద్ద వెంకటేశ్వర్లు, యాకుబ్, బానాల రాజన్న, వీరభద్రం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ఏపిటిఎఫ్ లక్ష్యం

మహబూబాబాద్ రూరల్,జనవరి19,(ప్రభాతవార్త):




ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ఎపిటిఎఫ్ లక్ష్యమని శాఖ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు ఏ.నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం నూతన ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మైన శ్రీనివాస్‌తో కలసి వారు మాట్లాడుతూ గత 14సంవత్సరాలుగా అనేక సమస్యలను పరిష్కరించామన్నారు. విద్యారంగ అభివృద్ధి, సామాజిక సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నదన్నారు. ఉపాధ్యాయులు సామాజిక ఇంజనీర్లని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ముందుండాలని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులు, విద్యారంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో నూతన ఉపాధ్యాయులకు విద్యారంగ సమస్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీశైలం, ఐలయ్య, సువర్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, చీకటి ఉపేందర్, జిల్లా కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, రవీందర్, జనార్దన్, సబియాబాను, శ్రీలత, మండలాల బాధ్యులు సారెడ్డి రామలింగారెడ్డి, బాబురావు, విద్యాసాగర్, విజయ్‌కుమార్, వెంకట్రామనర్సయ్య, యాదగిరి, బాలాజి, భావ్‌సింగ్, క్రాంతికుమార్, యాదయ్య, రమేష్, రాజు, మనోహర్, రమేష్, రఫిక్, శ్రీనివాస్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు సమాజానికి ఆదర్శప్రాయులు

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య**

బయ్యారం,జనవరి19,(ప్రభాతవార్త): నిత్యం సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైందని, ప్రభుత్వానికి ప్రజలకు దిక్సూచి లాంటిదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో విలువైందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండలంలోని బయ్యారం ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్‌రెడ్డి అధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 2021లో బయ్యారం ప్రెస్‌క్లబ్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఎంతో సఖ్యతగా ఉంటూ అన్నివర్గాల



వారి వార్తలను నిత్యం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. బయ్యారం ప్రెస్‌క్లబ్‌కు తమ వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని భరోసా కల్పించారు. ప్రెస్‌క్లబ్ సంఘానికి సహకరించిన భూక్యా ప్రవీణ్‌నాయక్, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, చెరుకుపల్లి నరేందర్, మండ నాగరాజు, షేర్ వెంకన్న, నర్సయ్య, నాగమని, వెంకటేశ్వరరావు, సుమన్, వీరస్వామి, వెంకటపతి, సంపత్, కవిత, శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, మధుకర్‌రాజులను ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలోన సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు నాయిని ఇంద్రారెడ్డి, సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, పగడాల శ్రీనివాస్, సభ్యులు షేక్ జిలాని, బానోత్ స్వామి, ప్రకాష్, సతీష్, కపిల్, సందీప్, వినయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల అమలుకై ప్రజలు ధరఖాస్తు చేసుకోవాలి

**-మున్సిపల్ కమిషనర్ రవీందర్**

మహబూబాబాద్,జనవరి19,(ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియలో భాగంగా పేర్లు నమోదు కాని వారు మరల ధరఖాస్తు చేసుకోవాలని మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుండి 24వ వరకు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు, మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు తమ తమ వార్డులో నిర్వహించే సభల్లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. 21తేదీన 1,2,14,19,21 వార్డుల వారు, మధ్యాహ్నం 3,13,15,22,28వార్డుల 22తేదీన 4,9,16,23,33, వార్డుల వారు, మధ్యాహ్నం 5,10,24,30,36వార్డులు 23తేదీన 6,11,17,25,34వార్డుల వారు, మధ్యాహ్నం 7,12,18,26,35వార్డులు 24తేదీన 8,27,29వార్డుల వారు మధ్యాహ్నం 20,31,32వార్డుల వారు తమ వార్డుల్లో నిర్వహించి సభలో పాల్గొని ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఇంగ్లీష్ ఒలంపియాడ్ ప్రతిభా పరీక్షను విజయవంతం చేయాలి

మరిపెడ,జనవరి19,(ప్రభాతవార్త):



ఎల్ల తెలంగాణ ఎస్‌సిఈఆర్‌టి తెలంగాణ భారతి ఫౌండేషన్ సహకారంతో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏకశిలా ఏంజెల్స్ హైస్కూల్‌లో ఈ నెల 21న జరిగే ఒలంపియాడ్ ఎలక్యూషన్ పోటీ పరీక్షలను విజయవంతం చేయాలని జిల్లా ఎల్ల ప్రధాన కార్యదర్శి భయగాని రామ్మోహన్ కోరారు. ఆదివారం వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఎయిడెడ్, జిల్లాపరిషత్ మోడల్ స్కూల్, కేజీబివి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ మండలస్థాయిలో గెలుపొందిన విద్యార్థులను జిల్లాస్థాయిలో జరిగే ఆంగ్ల ప్రతిభ పరీక్షకు హాజరుపరిచి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 8,9 తరగతులు చదివే విద్యార్థులు ఈ పోటీ పరీక్షలకు అర్హులన్నారు. ఈ పరీక్షలతో విద్యార్థుల్లో ఆంగ్లభాషపై నైపుణ్యాన్ని అంచనా వేయడమే కాకుండ భాష సాహిత్యం, సమర్థవంతమైన కమ్యూనికేషన్‌పై అవగాహన కలుగుతుందన్నారు.

## మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలి

మహబూబాబాద్ రూరల్,జనవరి19,(ప్రభాతవార్త): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న పిలుపునిచ్చారు. ఆదివారం చేపూరి గణేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలన్న లక్ష్యంతో మతాల పేరుతో హిందుత్వ ఎజెండాతో పరిపాలన చేయాలని చూస్తుందని వాటిని తిప్పికొట్టాలని రాజన్న అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్‌లకు దోచిపెడుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కరణలో నిర్లక్ష్యం వహించడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందన్నారు. ఈ నెల 25 నుండి 28వరకు సంగారెడ్డిలో జరిగే సిపిఎం మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుడ్డెల రామ్మూర్తి, వెలిశాల సుధాకర్, నాగెల్లి సురేష్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



# వడ్లభస్తాల దొంగలు అరెస్టు : ఎస్సై రమేష్ బాబు

**॥కేసుల్లో రూ.4లక్షల విలువైన**

**359 భస్తాలు స్వాధీనం**

*నెల్లికుదురు, జనవరి 19, ప్రభాతవార్త*



11కేసుల్లో రూ.4లక్షల విలువైన 359 వడ్ల భస్తాలను స్వాధీనం చేసుకుని 8మందిపై కేసు నమోదు చేసినట్లు స్దానిక ఎస్సై రమేష్‌బాబు తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ...మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో ఎస్సై పోలీస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అశోక్ లేలాండ్ వాహానం అనుమానస్పదంగా అతివేగంతో వెళ్తున్న క్రమంలో వాహానాన్ని ఆఫి తనిఖీ చేయగా 50వడ్ల భస్తాలు ఉన్నాయని,ఇవి ఎక్కడివని డ్రైవర్ హాలావత్ సాగర్‌ను విచారించగా కొత్తూరు జిపి రాయపర్తి మండలం అతను కేసముద్రం మార్కెట్‌లో రాము,నెహ్రూలకు అమ్ముతున్నట్లు తెలిపారు.వారిపై అనుమానం పెరగడంతో పూర్తి స్దాయిలో విచారించగా మహబాద్ జిల్లాలో మెచరాజు పల్లిలో 50భస్తాలు, తొర్రూరు 30, పూసపల్లిలో 30,ఇనుగుర్తి 20లతో 4దొంగతనాలు, వరంగల్ జిల్లా రాయపర్తిలో 104, నెక్కొం డలో 75,పర్వతగిరిలో 30 ఇలా మొత్తం 359 వడ్ల భస్తాలను దొంగతనం చేసి కేసముద్రంలో విక్రయిస్తుండగా స్వాధీనం చేసుకుని 8మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## తెగిన ఎస్సారెస్పీ కాలువ గండి పూడ్చివేత


*నెల్లికుదురు/ఇనుగుర్తి, జనవరి 19, ప్రభాతవార్త*



ప్రభుత్వం యాసంగి పంటకు రైతుల నీరందించాలనే లక్ష్యంతో నీరు విడుదల చేసిన క్రమంలో ఇనుగుర్తి మండలంలోని మిత్యాతండా వద్ద ఎస్సా రెస్పీ కాలువకు గండి పడటంతో,కాలువగండిని ముందస్తుగానే గుర్తించిన స్ధానిక నాయకుల సిఫారస్ మేరకు స్పందించిన ఎమ్మెల్యే డా.మురళినాయక్ తన స్వంత నిధుల నుండి తక్షణ ఆదేశాల మేరకు కాలువ గండిని పూడ్చి రైతులకు నీరు అందించే విదంగా చర్యలు చేపట్టడం పట్ల రైతులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,కిసాన్ కాంగ్రేస్ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య,మండల యూత్ అద్యక్షులు మద్ది రాజేష్,గుగులోతు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మెపా మండల కమిటీ ఎన్నిక

*ఇనుగుర్తి,జనవరి 19, ప్రభాతవార్త*



మెపా కమిటీ మండల ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చిల్లా నిరంజన్ ముదిరాజ్,జిల్లా ప్రధాన కార్యదర్శి జెట్టి యాకయ్య ముదిరాజ్ అద్యక్షతన వ్యవస్దాపక అద్యక్షులు పులి దేవేందర్ ఆదేశాల మేరకు మండల కమిటీని ఎన్నిక చేశారు.మండల కమిటీ అధ్యక్షులుగా గుండ్రపల్లి శ్రీను,ప్రధాన కార్యదర్శిగా రవీందర్,గుండా సునీల్,ఉపాద్యక్షులుగా మల్లం అజయ్,మల్లం రాజశేఖర్,కోశాధికారిగా లింగాల శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా మాలి రమేష్,చెట్టబోయిన సాయి,మాలి హరీష్,గౌరవ అద్యక్షులుగా లింగాల నర్సయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రాలను అందచేశారు.

## సంక్షేమ పథకాలకు గ్రామసభల ద్వారా ఎంపిక

*చిన్నగూడూరు,జవనరి19,ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెల 21 నుండి 24వరకు నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి ఆదివారం తెలిపారు.21న ఉదయం గుండంరాజుపల్లి, మధ్యాహ్నం పగిడిపల్లి,22న ఉదయం మంగోలిగూడెం,ఉగ్గంపల్లి మధ్యాహ్నం తుమ్మలచెరువు తండా,23న ఉదయం విస్సంపల్లి, మధ్యాహ్నం మన్నెగూడెం,మంచ్యతండా,24న ఉదయం జయ్యారం, చిన్నగూడూరు గ్రామాల్లో ఆయా గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభల్లో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఆయా గ్రామపంచాయతీల్లో గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి : ఎస్సై సురేష్

*నర్సింహులపేట,జనవరి 19, ప్రభాతవార్త*



క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని ఎస్సై సురేష్ అన్నారు.మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ...చదువుతోపాటు యువత క్రీడల్లో రాణిస్తే ప్రభుత్వం నుండి మంచి గుర్తింపు ఉంటుందన్నారు.క్రీడలను ప్రోత్సహిస్తూ గ్రామానికి చెందిన నాయిని మనోహర్ రెడ్డి జ్ఞాపకార్ధం బండ లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు క్రీడలను నిర్వహించడం పట్ల వారి కుటుంబాన్ని అభినందించారు.అనంతరం విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులను అందచేశారు.ప్రథమ బహుమతి చిట్యాల,ద్వితీయ బహుమతి నర్సింహులపేట జట్లకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అద్యక్షులు రమేష్,నాయిని సురేష్ రెడ్డి,యూత్ మండల అద్యక్షులు పొన్నం శ్రీకాంత్,చిర్ర సతీష్,నగేష్ కుమార్ నిర్వాహాకులు అంజి,మనోజ్,నితీష్,ఉదయ్,రోహిత్,హరీష్,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐగా తౌటమ్ గణేష్

*తొర్రూరు,జనవరి 19,ప్రభాతవార్త*



తొర్రూరు పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా ఆదివారం తౌటమ్ గణేష్ తమ పదవి బాధ్యతలను స్వీకరించారు.2009 లో ఎస్సైగా ఎన్నికై ఇంటెలిజెన్స్ సిఐగా మట్టెవాడ,ఆత్మకూరు, సీసీఆర్‌ఎస్ వరంగల్,ఎలక్ట్రిసిటిలో విజిలేన్స్ అధికారిగా పనిచేస్తూ డిప్యూటేషన్‌పై తొర్రూరు సిఐగా వచ్చారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తొర్రూరు లో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని,యువత చేడు మార్గంలో పయణించకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని ఈ సందర్బంగా కోరారు.

## పరిశుభ్రతతోనే వ్యాదులు దూరం

*మరిపెడ,జనవరి19,ప్రభాతవార్త:*

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాదులు దూరం అవుతాయని, ప్రజలు ఉచిత వైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీకరుణ హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని గుర్రప్పతండాలో శ్రీకరుణ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిభిరంలో బిపి, షుగర్, ఈసిజి పరీక్షలు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మనం ఉండే ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే వ్యాదులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో బషీర్, ప్రశాంత్‌రెడ్డి, రాకేష్, వెంకటేష్, విజయ్, వరుణ్, భరత్, అశ్విని, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు వార్త**

## మామిడితోటలో సస్యరక్షణ చర్యలు

*నర్సింహులపేట,జనవరి 19, ప్రభాతవార్త*



మామిడితోటలు సాగు చేస్తున్న రైతులు శాస్త్రీయమైన సస్యరక్షణ చర్యలు చేపట్టడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చునని జిల్లా ఉద్యానవన,పట్టు పరిశ్రమల అధికారి మరియన్న రైతులకు సూచించారు.ఆదివారం మండలంలోని మామిడి తోటలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... తేనె మందు పురుగు నివారణకు 1లీటర్ నీటికి 2గ్రాముల రెస్పెక్టు,ఆకుమచ్చ నివారణకు 2గ్రాముల సాఫ్ కలిపి స్ప్రె చేసెటప్పుడు మొత్తం చెట్లు తడిచే విదంగా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వినయ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్‌లో సత్తా చాటిన ఆర్యభట్ట విద్యార్థులు

*తొర్రూరు,జనవరి 19,ప్రభాతవార్త*




అబాకస్ పోటీలలో సత్తా చాటిన ఆర్యభట్ట విద్యార్థులు ఆదివారం ఖాజీపేటలో నిర్వహించిన జిల్లా స్ధాయి అబాకస్ పోటీలలో తొర్రూరు ఆర్యభట్ట స్కూల్ విద్యార్థులు ప్రథమ,ద్వితీయ స్ధానాలను కైవసం చేసుకున్నారని ఆర్యభట్ట స్కూల్ కరస్పాండెంట్ నెలకుర్తి మధుకర్ రెడ్డి తెలిపారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్టార్ జూనియర్ విభాగం నుండి ప్రథమ బహుమతి ఫస్ట్‌క్లాస్ జోయ తన్వీర్,జూనియర్ విభాగం నుండి 3వ తరగతికి చెందిన ఎడ్ల అద్విక్‌రెడ్డి,ద్వితీయ బహుమతులను సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను మధుకర్‌రెడ్డి,ఉపాధ్యాయ బృందం అభినందిచారు.

## ట్రాఫిక్ నియమాలను పాటించాలి : ఎస్సై ఉపేందర్

*తొర్రూరు,జనవరి 19,ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరూ నియమాలను పాటిస్తూ తమ వాహానాలను నడపాలని తొర్రూర్ ఎస్సై ఉపేందర్ తెలిపారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతన స్ధానిక పోలీస్ స్టేషన్‌లో రోడ్డు భద్రత వారోత్సవాలను జరుపుకున్నారు.సందర్బంగా ఎస్ఐ ఉపేందర్ చేతుల మీదగా వాహానాలకు స్టిక్కర్లను అంటింఆరు.అనంతరం ఎస్స మాట్లాడుతూ ఆటో డ్రై వర్లు,ఇతర వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని,మద్యం తాగి వాహనాలు నడపవద్దని,టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు.లేనిపక్షంలో వాహానాలను సీచేసి కఠన చర్యలు తీసుకుంటామని అన్నారు.లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ చిదిరాల నవీన్ కుమార్,ఏడిసిఎస్ లయన్ రేగురి వెంకన్న,పి.జెడ్సె లయన్ పి.వెంకటేశ్వర్లు,జోన్ మెంబర్ లయన్ దామెర సరేస్,కోశాధికారి లయన్ శంకర్ ల ఆర్థిక సహాయంతో ట్రాఫిక్ రూల్స్‌కి సంబంధించిన స్టిక్కర్లను పంపిణీ చేవారు.ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి లయన్ రమేష్,లయన్ చిదురాల శ్రీనివాస్,గంగిశెట్టి రమేష్ కుమార్,ఆటో డ్రైవర్లు,వాహానాదారులు తదితరులు పాల్గొన్నారు.

# గంగారం లో మెగా వైద్యశిబిరం విజయవంతం

*గంగారం జనవరి 19ప్రబతవార్త*

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లో పోలీసులు నిర్వహించిన మెగా వైద్యశిబిరం విజయవంతం అవడంతో మహబూబాబాద్ జిల్లా పోలీసులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. గంగారం మండలం లో జిల్లా ఎస్పీ సుదీర్ రంనాథ్ కెకెన్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయా సీతక్క హాజరయ్యారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన గంగారం, కొత్తగుడ మండలాల్లో మహిళలు, వృద్దులు, గిరిజన ప్రజలు అనేక జబ్బులతో బాధపడుతున్నారు. వీరి బాధలను గమనించిన మహబూబాబాద్ జిల్లా పోలీసులు ఎస్పీ రామ్నాథ్ కేకన్ గంగారం, కొత్త్గూడ మండలాల పోలీసులు చొరవ తీసుకుని వైద్య శిభిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పదహారు విభాగాలకు సంబంధించిన వైద్యులు మహబూబాబాద్, నర్సంపేట, భద్రాద్రి కొత్తగూడెం డాక్టర్లు హాజరు అయ్యారు. వైద్యం కోసం రెండు మండలాల నుండి వేల సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ముందుగా గంగారం కూడలి నుండి పోలీసులు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున టపాసులతో, నృత్యాలతో మంత్రి సీతక్కకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వైద్య శిబిరం ప్రారంభించి ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ ఈ రోజు పోలీసులకు అనువైన సమయం కాకపోయినా ఇంత రిస్కు తీసుకొని వైద్య శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని ప్రజలు ఈ మెగా వైద్య శి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవలని అన్నారు, ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ఇంకా ఎన్నో అద్భుతమైన ఆరోగ్య సదుపాయాలు కల్పించడంలో ముందుంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాంనాథ్ కెకన్, డిఎస్పీ, సిఐలు, ఎస్ఐ లు,పోలీసులు, జిల్లా వైద్యాధికారి, డాక్టర్లు, వైద్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## వీటిని ఇలాగే వదిలేస్తారా..?!

### అటవీశాఖ బోర్డులపై పట్టింపేది

*గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త*

అడవులు, వన్యప్రాణుల ప్రాధాన్యత గురించి, వాటిని కాపాడుకోవడంలో ప్రజల భాధ్యత గురించి అవగాహన కలిగించేందుకు అటవీ ప్రాంతంలోని రోడ్డు వెంట అమర్చిన బోర్డులు ప్రస్తుతం పాడైపోయి పనికిరాకుండా అయ్యాయి. వాటిని అమర్చింది మొదలు ఇప్పటి వరకు అవి పాడైపోయిన తీరు వాటి నిర్వహణ పట్ల పట్టింపులేని ధోరణిని వ్యక్తం చేస్తున్నది. అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ధనం వెచ్చించి వీటిని ఏర్పాటు చేసారు. ఏ లక్ష్యంతో వాటిని అమర్చారో ఇప్పుడది నెరవేరడంలేదు. గూడూరు నుండి మహబూబాబాద్ వరకు జాతీయ రహదారిపై అడవి విస్తరించి ఉన్న ప్రాంతాల్లో వన్యప్రాణుల రక్షణ, అడవుల పరిరక్షణ, చెట్ల నరికివేత వల్ల కలిగే నష్టాల గురించి వివరించే నినాదాలతో కూడిన బోర్డులను అటవీశాఖ ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాల క్రితం అక్కడక్కడ ఏర్పాటు చేసారు. ఈమార్గంలో వెళ్లే వాహనదారులు, ప్రయాణీకులు ఈ బోర్డులపై రాసి ఉన్న వాటిని చదువుకొని తమ భాధ్యతను కొంతైనా గుర్తెరుగుతారన్న లక్ష్యంతో వీటిని పెట్టారు. ఇంత వరకు బాగానే ఉన్నా వాటిని కాపాడడంలో మాత్రం శ్రద్ధ కరవైంది. నినాదాలు రాసి పెట్టిన ప్లెక్సీలు ఊడిపోయాయి. కొన్నిచోట్ల బోర్డులకు సంబంధించిన రేకుల ప్లేట్లు కూడా మాయమయ్యాయి. దీంతో రోడ్డు వెంట ఖాళీ ఇనుప ఫ్రేములు మాత్రమే దర్శనమిస్తున్నాయి. అయినా వాటిని పునరుద్ధరించే దిశగా చర్యలు చేపట్టినట్లు కనిపించడం లేదు. సహజంగానే అవి గాలికో, వర్షానికో లేదా మానవ తప్పిదం వల్లనో పాడైపోయి వుంటాయనుకుంటే తిరిగి కొత్తవాటిని పెట్టకుండా అలాగే ఎందుకు వదిలేస్తున్నారనేది ప్రశ్నగా మిగిలింది.





## మున్నూరుకాపులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

### వార్షిక సభలో సంఘం నాయకులు

*కేసముద్రం, జనవరి 19, ప్రభాతవార్త*

రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న మున్నూరుకాపులకు జనాభా ప్రాతిపదికన విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడు నీలం శ్రీనివాస్, ముఖ్య సలహాదారు తుంపిళ్ల శ్రీనివాస్ అన్నారు. మున్నూరుకాపు సంఘం మండలశాఖ 22వ వార్షికోత్సవ సభ అమీనాపురంలోని ఎంకె కన్వెన్షన్‌హాల్‌లో ఆదివారం జరిగింది. సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వీరు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేసారు. మున్నూరుకాపు కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలన్నారు. మండలశాఖ అధ్యక్షుడు చందా గోపి మాట్లాడుతూ 110 మంది సభ్యులతో ప్రారంభమైన సంఘం నేడు 232 మందితో విస్తరించడం జరిగిందన్నారు. సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అతిపెద్ద కన్వెన్షన్ హాల్ నిర్మించి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందామన్నారు. ఇందులో వద్దిరాజు సోదరులు కిషన్, రవిచంద్రల సహకారం మరవలేనిదన్నారు. భవిశ్యత్తులో కూడా సంఘాన్ని మరింత అభివృద్ధిపథంలోకి నడుపుకోవడానికి మున్నూరుకాపులు ఐకమత్యంగా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల టిజిఆర్టీసి బోర్డు సభ్యుడిగా నియామకమైన రావుల మురళి, కన్వెన్షన్‌హాల్ నిర్మాణానికి సహకరించిన మేస్త్రీలు, ఇతరులతో పాటు బిజెపి మండల అధ్యక్షుడిగా ఎన్నికైన ఉప్పునూతుల రమేష్‌లను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు దేవేందర్, కమటం స్వామి, సింగంశెట్టి ఏకాంతం, కముటం శ్రీనివాస్, ఆకుల సుధాకర్, రావుల మురళి, ప్రవీణ్‌కుమార్, యాదగిరి, కొమ్మన్న, శ్రీనివాస్, వెంకన్న, వెంకటేశ్వర్లు, పెద్ద స్వామి, శోభన్, శివకుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

*కేసముద్రం, జనవరి 19, ప్రభాతవార్త*

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసి బెదిరింపులకు పాల్పడిన మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ కేసముద్రం మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు డిమాండ్ చేసారు. ఈమేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కేసముద్రం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణమాదిగ పట్ల రామ్మూర్తి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. అన్ని వర్గాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతునిస్తున్న తరుణంలో రమ్మూర్తి దురుసు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వర్గీకరణను కోరేవారిని బహిష్కరించాలనడం అవివేకమన్నారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కొరకు మందకృష్ణమాదిగ నిరంతర పోరాటం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కంటిపూడి అరుణ్ పాల్గొన్నారు.



## గూడూరు వార్త

## 30 వేల వరి గడ్డివాము దగ్ధం

*కొత్తగూడ జనవరి 19 ప్రభాత వార్త*

మండలం జంగవానిగూడెం ( రాంపూర్ ) ఈక అశోక్ కి చెందిన పశువులకు దాన వేసే గడ్డివాము అగ్నిహుతి సుమారు 30 వేల రూపాయల గల వరిగడ్డి పూర్తిగా కాలిపోయింది.పశువుల కొట్టం కావడంతో దానికి సంబంధించిన కలప కూడా పూర్తిగా కాలిపోయిందని అశోక్ తెలిపారు.



## నాయి బ్రాహ్మణులు సంఘటితం కావాలి

*గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త*

కుల సమస్యల పరిష్కారం కొరకు నాయిబ్రాహ్మణులంతా సంఘటితం కావాలని నాయిబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఎన్ఓపిఎ) జిల్లా అధ్యక్షుడు ఎలమందల కృష్ణప్రసాద్ కోరారు. గూడూరులో నాయిబ్రాహ్మణ సేవా సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాయిబ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలని, ఉన్నత స్థానాల్లో నిలబడాలని అన్నారు. 55 సంవత్సరాలు దాటిన నాయిబ్రాహ్మణులకు ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలశాఖ ప్రతినిధులు పగిడిపాల మల్లయ్య, ఎలమందల సారంగం, మల్లయ్య, సురేష్, మురళి, వెంకటాద్రి, తిరుపతి, రమేష్, సంధ్యారాణి, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బెల్లం పట్టివేత-స్కూటీ సీజ్

*కేసముద్రం, జనవరి 19, ప్రభాతవార్త*

మండలంలోని బ్రహ్మంగారితండ వద్ద రూట్‌వాచ్ నిర్వహిస్తున్న



సమయంలో ఒక స్కూటీపై నల్లబెల్లం, పటిక, గుడుంబా అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు గూడూరు ఎక్సైజ్ సిఐ ఎన్ భిక్షపతి తెలిపారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా జరుపుతున్న దాడుల్లో భాగంగా రూట్‌వాచ్ నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులు ఓ స్కూటీపై 160 కిలోల బెల్లం, 20 కిలోల పటిక, 5 లీటర్ల గుడుంబాను తరలిస్తుండగా పట్టుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. స్కూటీని సీజ్ చేసి కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ రాజేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపానకం ధ్వంసం

*గూడూరు, జనవరి 19, ప్రభాతవార్త*

మండలంలోని గోవిందాపురం గ్రామంలో ఆదివారం గుడుంబా దాడులు నిర్వహించనట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ఈ సందర్భంగా అనుమానాస్పద స్థావరాల్లో సోదాలు జరిపి 200 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ రాజేశ్వరితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:

నేడు సోమవారం జరుగనున్న ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.జిల్లాలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు విచారణ ప్రక్రియలో జిల్లా, మండల స్థాయి అధికారులు భాగస్వాములైనందున 20వ తేదిన సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మేరకు ప్రజావాణి తాత్కాలిక రద్దుపై ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు.జిల్లా, మండల అధికారులు క్షేత్రస్థాయి విచారణ, 21వ తేది నుండి జరుగనున్న గ్రామసభలు నిర్వహణ విధులలో నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. రేషన్ కార్డుల విషయంలో అసత్య ప్రచారాలు నమ్మవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరిస్తాం ఇది నిరంతర ప్రక్రియ. దరకాస్తూ చేసుకొని వారి నుండి దరకాస్తూ స్వీకరిస్తాంవరంగల్ జిల్లా కలెక్టర్ డా,సత్య శారదా వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్తఅర్హులైన ప్రతి ఒక్కరికి నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించుటకు చర్యలు తీసుకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఆదివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, మునిసిపల్ వార్డులలో పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికు, పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి నుండి దరకాస్తుల స్వీకరిస్తామని, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, పరిగణనలోకి తీసుకుంటామని, మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు. ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరకాస్తూ చేయని వారు దరకాస్తూ చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత పాటిస్తాం... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ప్రతి ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత పాటిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి నిరుపేద భూమిలేని కుటుంబము 2023 24 సంవత్సరానికి 20 రోజుల ఉపాధి హామీ పని చేసి ఉంటే ఆ కుటుంబానికి ప్రతి సీజన్కు 6000/ రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/ రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ఇవ్వబడుతుంద అన్నారు. వ్యవసాయ యోగమైన ప్రతి భూమికి రైతు భరోసా పథకం కింద ప్రతి సీజన్కు 6000/ రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/ రూపాయలు ప్రతి ఎకరానికి ఇవ్వబడుతుందన్నారు.

# ఎక్కడ పనిచేసినా కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం

### ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

### తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్

### కోట గుళ్ళలో సాయి చైతన్య, కీర్తి దంపతుల ప్రత్యేక పూజలు





గణపురం జనవరి 19 ప్రభాతవార్త:

వృత్తిరీత్యా ఎక్కడ పనిచేసినా కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని ఆలయ అభివృద్ధిలో ఎల్లవేళలా పాలుపంచుకుంటామని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య ఐపీఎస్ అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సాయి చైతన్య, కీర్తి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, వేద పాఠశాల విద్యార్థి అఖిల్ సాయి లు, కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికారు. గత సంవత్సరం ఆలయ ప్రాంగణంలో నందీశ్వరుని సాయి చైతన్య, కీర్తి దంపతులు తమ సొంత ఖర్చులతో ప్రతిష్టించారు, అనంతరం మొదటిసారి దంపతులు ఆలయాన్ని సందర్శించి మొదట గణపతి పూజ నిర్వహించిన అనంతరం నందీశ్వరునికి, గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించి శ్రీ భవానీ మాతకు పట్టు వస్త్రాలు చీరే సారె సమర్పించారు. అనంతరం పూజ కార్యక్రమాల అనంతరం అర్చకులు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పట్టువస్త్రాలు పూలమాలలతో సాయి చైతన్య, కీర్తి దంపతులను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# రేషన్ కార్డుల విషయంలో అసత్య ప్రచారాలు నమ్మవద్దు..

### అర్హులైన ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తులు స్వీకరిస్తాం

### ఇది నిరంతర ప్రక్రియ

### దరకాస్తూ చేసుకొని వారి నుండి దరకాస్తూ స్వీకరిస్తాం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారదా




వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికి నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించుటకు చర్యలు తీసుకొంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఆదివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, మునిసిపల్ వార్డులలో పరిశీలనకు వచ్చే అధికారులు, సిబ్బందికు, పంచాయతీలలో నిర్వహిస్తున్న గ్రామసభల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరి నుండి దరకాస్తుల స్వీకరిస్తామని, గతంలో ప్రజా పాలన కార్యక్రమంలో తెల్ల పేపర్ పై స్వీకరించిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులు, పరిగణనలోకి తీసుకుంటామని, మిస్ అయిన దరఖాస్తుదారుడు గ్రామ సభలో తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. నాలుగు పథకాల అమలును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈనెల 26వ తేదీ నుండి అమలు చేయనున్న నేపథ్యంలో ఎలాంటి అసత్య ప్రచారాలకు ప్రజలు నమ్మవద్దని కలెక్టర్ కోరారు. ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగి దరకాస్తూ చేయని వారు దరకాస్తూ చేసుకోవాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా లబ్ది చేకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత పాటిస్తాం... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ప్రతి ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత పాటిస్తామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి నిరుపేద భూమిలేని కుటుంబము 2023 24 సంవత్సరానికి 20 రోజుల ఉపాధి హామీ పని చేసి ఉంటే ఆ కుటుంబానికి ప్రతి సీజన్కు 6000/ రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/ రూపాయలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద ఇవ్వబడుతుంద అన్నారు. వ్యవసాయ యోగమైన ప్రతి భూమికి రైతు భరోసా పథకం కింద ప్రతి సీజన్కు 6000/ రూపాయలు చొప్పున సంవత్సరానికి 12,000/ రూపాయలు ప్రతి ఎకరానికి ఇవ్వబడుతుందన్నారు.

# ప్రతీ నిరుపేదకు సంక్షేమ పథకాలు

### అర్హుల ఎంపికే అత్యంత కీలకం.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:

ప్రతీ నిరుపేదకు సంక్షేమపథకాలను అందజేస్తామని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు.ఆదివారం జిల్లాలోని శామీర్పేట్, పసరమడ్ల గ్రామపంచాయతీల్లో, బచ్చన్నపేట, నర్మేట మండలపరిధిలో, అలాగే మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులోగల ఇందిరమ్మ కాలనీలో నాలుగవరోజు కొనసాగుతోన్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహారభద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లసర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా క్షేత్రస్థాయిలో సందర్శించి, నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత మేరకు సర్వే జరిగింది? ఎన్ని ఇళ్లు పూర్తయ్యాయి? వంటి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారి సమస్యలపై ఆరాతీసి, సందేహాలను నివృత్తి చేసి, భరోసా కల్పించారు.ఈసర్వే ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్దేశిత గడువు (రేపటి) లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. పథకాల అమలులో సమన్వయంతో వ్యవహరించాలని, లబ్ధిదారులఎంపిక నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూకూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి విస్తృత ప్రచార కార్యక్రమాల ద్వారా తీసుకెళ్ళాలని, నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా లబ్ధిదారుల ఎంపిక ముసాయిదా జాబితాను రూపొందించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26నుంచి ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతోందని, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకోసం ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామసభల్లో అభ్యంతరాలను, ప్రజాపాలన సేవాకేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్‌కార్డులకు (లేదా) కొత్త సభ్యుల చేర్పులకు దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతీఒక్కరికీ నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డులను అందజేస్తామని, కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డుల్లో ఎవరైనా కుటుంబ సభ్యులులేని వాటి దరఖాస్తులను, అదేవిధంగా గతంలో మీసేవా కేంద్రాల్లో కొత్తగా కుటుంబ సభ్యుల చేర్పులకోసం, మ్యుటేషన్స్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ప్రజాపాలన సేవాకేంద్రంలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా క్షుణ్ణంగా సర్వే జరుగుతోందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా జిల్లాలో వందశాతం పూర్తయ్యిందని, ఎంపిడిఓ, మునిసిపల్ కమిషనర్ లాగిన్‌లలోని సూపర్‌చెక్‌లు కూడా పూర్తయినట్లు వెల్లడించారు. అలాగే గ్రామసభలను నిర్వహించి, వాటిలో ఈ లబ్ధిదారుల ముసాయిదా జాబితాను ప్రదర్శిస్తామని, అందులో ఏమైనా అభ్యంతరాలు వస్తే ఖచ్చితంగా స్వీకరిస్తామని, ఇంకా ఎవరైనా మొత్తానికే అర్జీ చేసుకోనివారు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని కోరారు. నిరుపేద కుటుంబాలకు లబ్ధిచేకూరే విధంగా పారదర్శకంగా ఈసర్వే



చేపట్టినట్లు తెలిపారు.అదేవిధంగా ఈనెల 21 నుంచి 24వరకు నిర్వహించే గ్రామసభల్లో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.రైతుభరోసా కింద సాగుకు అనువుగాలేని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. ఈ పరిశీలనలో మండలప్రత్యేక అధికారి రామారావునాయక్, తహసీల్దార్ హుస్సేన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.